




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక



లక్ష్యం సమస్య మీది...! పరిష్కారం మాది..!

'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.

మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.

ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....

మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :

కె. శ్యామ్, రీజనల్ మేనేజర్, సెల్: 6304220819

లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

జె.మోహన్, జనరల్ మేనేజర్, సెల్: 7093410700



ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:259 బుధవారం 12-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## ఢిల్లీ పేలుళ్ల కేసు ఎన్ఐఏకి..



2లో

**(న్యూఢిల్లీ: నుంచి)** కేంద్ర హెూం శాఖ ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో చోటుచేసున్న భారీ పేలుడు ఘటనపై దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ కు అప్పగించింది. దీంతో ఎన్ఐఏ వెంటనే రంగంలోకి దిగింది. ఘటనా స్థలికి చేరుకుని సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపులు, సాక్ష్యాల సేకరణ, స్థానిక అధికారుల సమన్వయంతో అనుమానితుల కదలికలు, ఘటన వెనుక కుట్రను కనిపెట్టే చర్యలు చేపట్టింది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయిన దరిమిలా ఇది ఉగ్రవాద చర్యగా కేంద్రం అనుమానిస్తుండటంతో ఎన్ఐఏకు దర్యాప్తు బాధ్యతను కేంద్రం అప్పగించింది

## బీహార్ లో ఎన్‌డీఏ జయకేతనం-పీపుల్స్ పల్స్


### బీహార్ లో జే.డీ.యూ(యూ)..బీజేపీ లదే హవా...

8లో

- బీహార్ లో బీజేపీ, జేడీయూ(యూ) నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి భారీ మెజారిటీతో అధికారం చేపట్టే అవకాశాలు ఉన్నట్టు పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వేలో వెల్లడయింది.
- ఎన్డీయే కూటమి దాదాపు 8.3 శాతం ఓట్ల ఆధిక్యంతో మహాఘట్ బంధన్ మీద పైచేయి సాధించినట్లు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయ్యింది.
- నితీష్ కుమార్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళా రోజ్‌గార్ యోజన పథకం కింద కోటి 25 లక్షల మంది మహిళలకు రూ.10 వేల నగదు పంపిణీ చేయడం ఎన్డీఏ భారీ మెజారిటీ సాధించడానికి దోహదపడింది.
- ఎన్డీయే కూటమికి 46.2 శాతం ఓట్లు, మహాఘట్ బంధన్ కు 37.9 శాతం, నూతనంగా

# ఢిల్లీలో కారు బాంబు పేలుడు... సూత్రధారి డాక్టర్ ఉమర్ ఫొటో విడుదల

- ఢిల్లీ ఎర్రకోట వద్ద కారులో భారీ పేలుడు
- ఘటనలో 9 మంది మృతి.. 20 మందికి పైగా గాయాలు
- సూత్రధారి డాక్టర్ ఉమర్ మహమ్మద్ ఫొటో విడుదల చేసిన పోలీసులు
- పుల్వామాలో అదుపులోకి ఉమర్ కుటుంబ సభ్యులు ఆత్మాహుతి దాడి కోణంలో పోలీసుల దర్యాప్తు



2లో

న్యూఢిల్లీ, నవంబర్ 11 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన కారు బాంబు పేలుడు కేసులో కీలక పురోగతి లభించింది. ఈ దాడికి ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న డాక్టర్ ఉమర్ మహమ్మద్ ఫొటోను పోలీసులు తొలిసారిగా విడుదల చేశారు. ఈ భీకర పేలుడులో 9 మంది మృతి చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో నెమ్మదిగా వెళుతున్న హ్యుందాయ్ ఐ20 కారులో ఈ పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రతకు కారు ముక్కలైంది. ఆ సమయంలో కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సోమవారం కావడంతో ఎర్రకోటకు సెలవు ప్రకటించడం వల్ల పెను ప్రమాదం తప్పిందని, లేదంటే ప్రాణనష్టం భారీగా ఉండేదని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

## తుపాను ప్రభావిత ప్రాంతాలను

# ఉదారంగా ఆదుకోండి

- మొంథా తుపానుతో రాష్ట్రానికి రూ.6,384 కోట్ల నష్టం
- ముందస్తు ప్రణాళికతో ప్రాణ నష్టం జరగకుండా కాపాడాం
- గత పాలకులు విపత్తు నిధిని ఖాళీ చేశారు
- మొంథా తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా నష్టాన్ని తగ్గించారని సీఎంను కొనియాడిన కేంద్ర బృందం



2లో

అమరావతి, నవంబరు 11 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ కు మొంథా తుపాను కారణంగా వాటిల్లిన నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి ఉదారంగా ఆదుకునేలా సిఫార్సు చేయాలని కేంద్ర బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. తుపాను కారణంగా ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు, పంటలు, ఆక్వా, చేనేత రంగాలు దెబ్బతిన్నాయని అన్ని రంగాల్లో మొత్తంగా రూ.6384 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్టు కేంద్ర బృందానికి సీఎం వివరించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర హెూంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలోని కేంద్ర బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. క్షేత్రస్థాయిలో జరిపిన పరిశీలనల్ని సీఎం దృష్టికి తీసుకువచ్చింది. రెండు బృందాలుగా వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించి తుపాను నష్టాన్ని అంచనా వేశామని వివరించింది. కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను సందర్శించనట్టు తెలిపింది. మొంథా తుపాను, భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 443 మండలాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుపాను కారణంగా ప్రభావితం అయ్యాయని ప్రభుత్వం నివేదికలో పేర్కొంది.

దాదాపు 10 లక్షల మంది తుపానుతో పాటు భారీ వర్షాలకు ప్రభావితం అయ్యారని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 9,960 ఇళ్లు నీట మునిగాయని 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం పేర్కొంది. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు 4,566 ఇళ్లు దెబ్బతిన్నట్టు వివరించింది. 1.61 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతిందని.. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్ర బృందానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది.

4,794 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బ తిన్నాయని, 12,856 విద్యుత్ స్తంభాలు నేల కూలినట్టు తెలిపింది. అలాగే 2,318 విద్యుత్ ట్రాన్సఫార్మర్లు పాడయ్యాయని నివేదికలో పేర్కొంది. మొంథా తుపాను వల్ల నష్టపోయిన ప్రజల్ని ఆదుకునేందుకు 22 జిల్లాల్లో 1.92 లక్షల మందిని రిలీఫ్ క్యాంపులకు తరలించామని ప్రభుత్వం వెల్లడించింది. మొత్తం 3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున తక్షణ ఆర్ధిక సాయంగా అందించినట్టు కేంద్ర బృందానికి వివరించింది. రాష్ట్రంలో రహదారులు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలను తక్షణం పునరుద్ధరించేందుకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లను మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వం కేంద్ర బృందానికి నివేదించింది.

త్వరితగతిన సాయం వచ్చేలా చూడండి

రాష్ట్రంలో జరిగిన తుపాను నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినందున త్వరితగతిన నివేదిక ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని సీఎం కేంద్ర బృందాన్ని కోరారు. ఏపీ నుంచి రెండు రోజుల్లో తుది అంచనాలను కూడా

## రైతుల పంటలకు మెరుగైన ధర అందించడమే

# ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ లక్ష్యం

- ప్రతీ మండలంలోనూ 'నైబర్హుడ్ వర్క్ ప్లేస్'
- రైతుల పొలాల్లో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటుతో రైతులకు అదనపు ఆదాయం
- నూజివీడు మండలం మొర్సిపూడి లో రూ. 102 కోట్లతో ఏర్పాటుచేయనున్న రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ కు మంత్రి శంఖుస్థాపన




2లో

ఏలూరు, నవంబర్, 11 (లక్ష్యం న్యూస్) : రైతులు తాము పండించే పంటలకు మెరుగైన ధరను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. కనిగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు 60 పారిశ్రామిక ప్రాజెక్టులు మరియు 51 ఎంఎస్ఎంఈ లు ప్రారంభోత్సవంలో భాగంగా ఏలూరు జిల్లా నూజివీడు మండలం మొర్సిపూడి లో 102 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేయనున్న రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ ను పనులను మంగళవారం ముఖ్యమంత్రి వర్చ్యువల్ గా శంఖుస్థాపన చేయగా, నూజివీడు మండలం మొర్సిపూడి లో రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ పరిశ్రమకు మంగళవారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి శంఖుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి మొర్సిపూడి లో రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ పనులకు శంఖుస్థాపన చేశారు.

## 39 లక్షల మందికి

# 'క్యాన్సర్ స్క్రీనింగ్ '

- మిగిలిన వారికి 6 నెలల్లోగా పూర్తిచేసేలా ప్రణాళిక
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



2లో

**అమరావతి, నవంబర్ 11 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** క్యాన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు చేపట్టిన అసంక్రమిత వ్యాధుల( నియంత్రణ, నివారణ కార్యక్రమం 4.0 (ఎన్సీడీ) ద్వారా ఇప్పటివరకు రాష్ట్రంలో 39 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన జారీచేశారు. 'మహిళలకు నోటి, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు జరుగుతున్నాయి. మగ వారికి నోటి క్యాన్సర్ ప్రాథమిక (స్క్రీనింగ్ ) పరీక్షలు జరిగాయి. పరీక్షలు చేయించుకున్న వారిలో బ్రెస్టు క్యాన్సర్ 9,963 మంది, సర్వైకల్ క్యాన్సర్ 22,861 మంది మహిళలు అనుమానిత లక్షణాలు కలిగిన వారు ఉన్నారు. నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు కలిగిన వారు 26,639 మంది ఉన్నారు. వీరిని మరోమారు ఆయా ప్రాంతాల పీహెచ్ సి వైద్యులు పరీక్షలు చేసిన తరువాత అవసరమైన వారిని ఆయా జిల్లాల్లోని బోధనాసుపత్రులకు పంపుతున్నారు. అక్కడి ఆంకాలజిస్టులు మరోమారు క్యాన్సర్ అనుమానిత కేసులను పరిశీలించిన అనంతరం 'వ్యాధి' నిర్ధారణ చేస్తారు. తదనుగుణంగా చికిత్స మొదలవుతుంది. ఈ చికిత్స నిమిత్తం బోధనాసుపత్రుల్లో ప్రత్యేకంగా '222' నెంబరుతో ఓపీ రూము కేటాయించారు' అని మంత్రి సత్యకుమార్ వివరించారు. గత ఎన్సీడీ 3.0లో కంటే గత సెప్టెంబరు 17 నుంచి ప్రారంభమైన ఎన్సీడీ 4.0 స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ ప్రాధాన్యంపై కాస్త సానుకూల మార్పు కనిపిస్తుందని వెల్లడించారు.

## ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం



2లో

- ఒకే రోజు 27 ఎం.ఎస్.ఎంఈ పార్కులకు శంకుస్థాపన చారిత్రాత్మక ఘట్టం
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- విశాఖ జిల్లా పెదగంట్యాడలో ఎం.ఎస్.ఎంఈ పార్కుకి శంకుస్థాపన చేసిన మంత్రి

విశాఖ/ పెద గంట్యాడ, నవంబర్ 11 : (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :

## మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు అజరామరం

**తాడేపల్లి:(లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా అందించిన సేవలు అజరామరం అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కొనియాడారు. ఇవాళ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి వైయస్ జగన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు మైనార్టీ సంక్షేమ, జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వైయస్ జగన్ ట్వీట్ చేశారు. జయంతి కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఖాదర్ బాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.హాఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీలు రుహుల్లా, లేళ్ళ అప్పిరెడ్డి, మైనారిటీ నాయకులు నూరీ ఫాతిమా, షేక్ ఆసిఫ్, మెహబూబ్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచనతో రండి.. అవకాశాలు అందుకోండి

- పెట్టుబడులకు అనువుగా 175 నియోజకవర్గాల్లో ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు
- ఎంఎస్ఎంఈల ద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు
- కేంద్రం ఏ పాలసీ తెచ్చినా మొదట అమలు చేసేది ఏపీనే
- 2026 నాటికి వెలుగొండ పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం
- కనిగిరి ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కుల ప్రారంభించిన సీఎం



2లో

కనిగిరి, నవంబర్ 11 (లక్ష్యం ప్రకాశం జిల్లా ప్రతినిధి) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. యువత ఆలోచనలతో ముందుకు వస్తే పారిశ్రామిక యూనిట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని ప్రకటించారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ప్లగ్ అండ్ ప్లే విధానంలో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. విద్యుత్తు, నీటి సరఫరా, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను ఈ పార్కుల్లో కల్పిస్తూ పెట్టుబడులకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీంతో పాటు 17 జిల్లాల్లో ఏర్పాటు చేసిన మరో 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 868 ఎకరాల విస్తీర్ణంలో రూ.873 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులను పరిశ్రమల శాఖ చేపట్టింది. పారిశ్రామిక పార్కుల్లో భూమి పొందిన 1597 ఎంఎస్ఎంఈ సంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు సీఎం చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 వివిధ మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తదితర జిల్లాల్లోని పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు చేసిన పారిశ్రామిక వేత్తలతోనూ సీఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

### సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు

పరిశ్రమలకు అనువైన వాతావరణం, పాలసీలు రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం తగిన చేయూత అందిస్తుందని సీఎం అన్నారు. ఈ అంశంపై మాట్లాడుతూ "నేడు 99 కంపెనీల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి 2 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. జనవరికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం.175 నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి ప్రతీ కుటుంబంలోనూ ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తను తయారుచేస్తాం. భవిష్యత్ అంతా టెక్నాలజీదే. క్వాంటం కంప్యూటింగ్ జనవరికి అమరావతిలో ప్రారంభం అవుతుంది. ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లను మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి చేసి పంపించేలా పరిస్థితి మారుతుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇంటి నుంచే తయారు చేసుకునేలా ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం.

## తూఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన కేంద్ర బృందం

## బాపట్లలో అపార నష్టం జరిగింది - పౌసుమి బసు


**(చిరాల (బాపట్ల జిల్లా), నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)** : మొంథా తుపానుకు బాపట్ల జిల్లాలో జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కేంద్ర బృందం సభ్యురాలైన కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు తెలిపారు. మొంథా తుపాను దాటికి బాపట్ల జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాలలో కేంద్ర బృందం మంగళవారం పర్యటించింది. కేంద్ర బృందం సభ్యులైన కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు, కేంద్ర ఆర్థిక శాఖ ఎఫ్ సి డి ఉపసంచాలకులు మహేష్ కుమార్, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ శశాంక్ శేఖర్ రాజ్, ఎన్ ఆర్ ఎస్ సి ఐ ఎస్ ఆర్ ఓ శాస్త్రవేత్త సాయి భగీరథ్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ లు కలిసి చీరాల, వేటపాలెం, కారంచేడు మండలాలలో విస్తృతంగా మంగళవారం పర్యటించారు. తొలుత వేటపాలెం మండలం రామాపురం బీచ్ వద్ద రామాపురం వాడరేవు రహదారిపై 36 మీటర్ల మేర దెబ్బతిన్న రహదారి, కూలిన కల్వర్టును బృందం పరిశీలించింది. పర్యాటకులు నిత్యం సందర్శించే ప్రాంతాలను కలిపే రహదారిపై ఆరుచోట్ల కల్వర్టులు కూలిపోయాయని, రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని

2లో

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
బుధవారం 12-11-2025

# తుఫాను నష్టం - కేంద్ర కమిటీ పరిశీలన

- తుఫాను కు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనలు, పంట పొలాలు పరిశీలన.
- కమిటీ సభ్యులకు జరిగిన నష్టాన్ని వివరించిన కలెక్టర్, అధికారులు.




మంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లు వంతెనలు కల్వర్టులు పొలాలను పరిశీలిస్తున్న కేంద్ర కమిటీ సభ్యులు..

**బాపట్ల నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)**
మంథా తుఫాను దాటికి దెబ్బతిన్న రోడ్లు, సప్టాలు, కల్వర్టులు, బ్రిడ్జిలు, పంట పొలాలను కేంద్ర కమిటీ మంగళవారం పరిశీలించింది. బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజక వర్గాల పరిధిలో దెబ్బతిన్న ఆయా గ్రామాలలోని రోడ్లను చప్టాలను బ్రిడ్జిలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా చీరాల, ఐ. టి. సి. సాండ్రిజ్ గెస్ట్ హౌస్ లో తుఫాను నష్టం పై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను కేంద్రానికి చెందిన వివిధ మంత్రిత్వ శాఖల అధికారుల కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కు చెందిన అధికారులూ పరిశీలించారు. పిదప ఈ అధికారుల బృందం చీరాల మండల పరిధిలోని, రామాపురంలో దెబ్బతిన్న పంచాయ తీరాజ్ బీచ్ రోడ్డును, కల్వర్టును పరిశీలించారు. ఆపై చీరాల, వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం సమీపంలో దెబ్బతిన్న రోడ్డు వంతెనను, కల్వర్టులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం పర్చూరు నియోజకవర్గ పరిధిలోని కారంచేడు మండలం, కారంచేడు సమీపంలో దెబ్బతిన్న కొమ్మమూరు కాలువ, నీట మునిగిన వరి పైరులను పరిశీలించి, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా కారంచేడు పర్చూరు మధ్యనున్న కప్పల వాగు ప్రాంతంలో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను చూశారు. ఆపై కారంచేడు స్వర్ణ గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్లను, పర్చూరు సమీపంలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి నష్టం అపారం అన్నారు. త్వరితగతిన నివేదికలు రూపొందించి కేంద్రానికి అందించి, సత్వరసాయానికై సిఫార్సు చేస్తామన్నారు. ఈ పర్యవేక్షణలో కేంద్ర కమిటీ సభ్యులు పి. పౌసుమి బసు, మహేష్ కుమార్, శశాంక్ శేఖర్ రాయ్, సాయి భగీరథ్ లతో పాటుగా, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా కలెక్టర్, డాక్టర్ వి. వినోద్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంఏఎం ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఏఎం కాలేజీ చైర్మన్ మెదరమెట్ల రామ శేషగిరిరావు**

**నరసరావుపేట నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామం లోనీ ఎం.ఏ.ఎం ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మరియు ఇండస్ట్రీ 4.0 టూల్స్ ఫర్ ఇన్నోవేటర్స్ మరియు ఎంట్రప్రెన్యూర్స్ అనే అంశం పై వర్క్ షాప్ నిర్వహించటం జరిగిందని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ విష్ణు మహిళా ఇంజనీరింగ్ కాలేజీ, భీమవరం కు చెందిన డాక్టర్ అనుజ్ మరియు డాక్టర్ అనోచ్ రిసోర్స్ పర్సన్లుగా హాజరై, విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ టూల్స్ వినియోగంపై ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు అనంతరం ఎం ఏ ఎం విద్యాసంస్థల అధినేత మెదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ భవిష్యత్లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లో అత్యంత శక్తివంతమైన





ఆయుధంగా మారుతుందని, ప్రతి విద్యార్థి ఈ రంగంలో నైపుణ్యం సంపాదించాలి అని, రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కలయికతో ఇండస్ట్రీ 4.0 ద్వారా మనిషి జీవితంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి అని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు మాట్లాడుతూ భవిష్యత్ ఉద్యోగావకాశాల్లో నిలదొక్కుకోవాలంటే ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ టూల్స్ పై అవగాహన తప్పనిసరి అని, విద్యార్థులలో ఈ అంశాలపై చైతన్యం కల్పించేందుకు కళాశాల తరచుగా ఇలాంటి వర్క్షాప్లను నిర్వహిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయకర్త రాధిక నిర్వహించగా ఇతర భాగాధిపతులు రవిశంకర్, నవీన్ లతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసైనికుడికి రూ. 10వేలు ఆర్థిక సాయం.

**- కష్టంలోనూ అనుచరులకు అండగా ఉండటమే నిజమైన నాయకత్వం: ప్రముఖ న్యాయవాది జనసేన నేత బత్తుల బాబురావు**

**మాచర్ల: (లక్ష్యం న్యూస్)**
నిజమైన నాయకత్వం అంటే కేవలం విజయాల సమయంలో సంతోషించడం కాదని, అనుచరులు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి ఆశ, ధైర్యం కల్పించి, అండగా నిలబడటమే అసలైన లక్షణం అని జనసేన నేత, ప్రముఖ న్యాయవాది వకీల్ సాబ్ బత్తుల బాబురావు అన్నారు. మాచర్ల పట్టణానికి చెందిన జనసైనికుడు కొమెర రమణయ్య భార్య ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పెద్ద ఆపరేషన్ చేయించుకోవడంతో, ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు మంగళవారం బత్తుల బాబురావు ఆసుపత్రికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన కొమెర రమణయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. వ్యక్తిగతంగా పండ్లు మరియు రూ. 10,000 ఆర్థిక సాయాన్ని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అందించి, ఆ జన సైనికునికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బత్తుల బాబురావు మాట్లాడుతూ, "నిజమైన నాయకత్వం అనేది, విజయాల పతాకాన్ని ఎగరేసేటప్పుడు మాత్రమే నవ్వుతూ, మురిసిపోయే కళ కాదు. అది తమ అనుచరులు అతిపెద్ద కష్టాల్లో, కన్నీళ్లలో, నిరాశలో ఉన్నప్పుడు కూడా వారి మనసుల్లో ఆశ అనే దీపాన్ని వెలిగించి, వారిని సంతోషంగా, ధైర్యంగా ముందుకు నడిపించే ఒక మహోన్నతమైన బాధ్యత" అని ఉద్ఘాటించారు. "అద్భుతమైన నాయకుడు తన వెనుక నడిచే వారి భయాన్ని తొలగిస్తాడు, వారి కష్టాన్ని తనదిగా పంచుకుంటాడు మరియు ఆ చీకటి రోజులలో కూడా తమ లక్ష్యం పట్ల వారి నమ్మకాన్ని చెక్కుచెదరకుండా కాపాడతాడు. కేవలం సుఖంగా ఉన్నప్పుడు సంతోషాన్ని పంచడం కాదు, కష్టంలో కూడా వెన్నుతట్టి, భవిష్యత్తుపై భరోసా కల్పించడమే



అసలైన, శాశ్వతమైన నాయకత్వ లక్షణం" అని ఆయన పేర్కొన్నారు. కష్ట సమయాలలో కూడా తన అనుచరులకు ధైర్యం, ఆశ కల్పించి, వారిని సంతోషంగా ఉంచేవాడే నిజమైన నాయకుడు అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల శివ, కొమర శ్రీను, డేవిడ్, చెన్నకేశవులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మీ సంతకమే.. మీ పిల్లల భవిష్యత్తుకు బాట : మాజీ ఎమ్మెల్యే శివకుమార్

**- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు కోటి సంతకాల సేకరణ**
**- బొమ్మువాని పాలెం రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శివకుమార్**

**కొల్లిపర నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)**
బొమ్మువానిపాలెం : మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వైఎస్సార్సీపీ పార్టీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని బొమ్మువానిపాలెం గ్రామంలో నిన్న రాత్రి జరిగిన రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సంద్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలల్ని ఏర్పాటు చేశారన్నారు. కొన్ని కళాశాలలు నడుస్తున్నాయని, మరి కొన్ని కళాశాలలు నిర్మాణ దశలో




ఉన్నాయన్నారు. మెడికల్ కళాశాలల్ని ప్రైవేటు పరంచేసేందుకు సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేయడం ద్వారా లక్షల కోట్ల రూపాయలు ఆదాయం పొంది పేద, మధ్యతరగతి ప్రజల విద్యార్థులకు వైద్య విద్యను అందరి ద్రాక్షగా మార్చివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదవాడి పిల్లలు డాక్టర్లు అవుతారని విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని భ్రష్టు పట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో పెట్టిన కారణంగా ఆరోగ్యశ్రీ మూత పడిపోయి ప్రజలు ఉచిత వైద్యం కోసం చేతులు చచాలిసిన దుస్థితి ఏపీలో నెలకొందని విమర్శించారు. కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని విజయవంతం చేసి కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కళ్లం వెంకటప్పరెడ్డి, అరి కోటిరెడ్డి, అరిగ అశోక్ రెడ్డి, ఆళ్ల శివ నాగిరెడ్డి, సుజాత, వేమూరి దీనమ్మ, కిషోర్ బాబు, భీమవరపు సంజీవరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఉగ్ర మూకల దుశ్చర్యలను సహించం

**మాచర్ల : నవంబర్ 11 మంగళవారం ( లక్ష్యం న్యూస్ ):**
దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో ఉగ్ర మూకలు జరిపిన భారీ బాంబ్ పేలుళ్లను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఖండించారు. ఈ నరమేధానికి పాల్పడి ఏ ఒక్కడిని భారత ప్రభుత్వం క్షమించదని, దీని వెనుక ఎవరున్నా అంతకు అంత ప్రతీకారం తీర్చుకునే వరకు ప్రదాని మోదీ నిద్రపోరని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టడానికి ప్రదాని మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా.. యావత్తు దేశం వెంట నడుస్తోందన్నారు. ఈ పేలుళ్ల ఘాతుకంలో అసువులుబాసిన అమాయక ప్రజలకు ఈ సందర్భంగా ఆయన నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మంత్రి నిమ్మల రామానాయుడు కు ఘన స్వాగతం



**లక్ష్యం న్యూస్( పెళ్లకూరు )నవంబర్ :11**
తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని శిరసనంబేడు వద్ద జరగనున్న ఎం ఎస్ ఎం ఈ పార్క్ శంకుస్థాపన సందర్భంగా మంగళవారం నాయుడుపేటకు వచ్చిన రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ను పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎం ఎస్ ఎం ఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రికి శాలువాలు కప్పి, పూలమాలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, నాయుడుపేట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జీవీఆర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జువ్వలపాటి మస్తాన్, మైలారి రాజశేఖర్, గాలి రమేష్ నాయుడు, తదితరులు మంత్రికి పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

## కేంద్రం కమిటీకి నష్టం నివేదికలు - ఎమ్మెల్యే



కేంద్ర కమిటీకి తుపాను నష్టం నివేదికలను అందిస్తున్న చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య

**చీరాల నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)** :మంథా తుపాను ప్రభావంతో చీరాల నియోజకవర్గంలో అపార నష్టం వాటిల్లిందనీ, తాము రూపొందించిన సంబంధిత నివేదికలను పరిశీలనకై వచ్చిన కేంద్ర కమిటీ బృందానికి అందించి త్వరితగతిన చేయూతనందించాలని కోరినట్లు చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. మంగళవారం చీరాల ఐ.టి.సి. సాన్డ్రిడ్జ్ గెస్ట్ హౌస్ లో తుఫాను నష్టం ఫోటో ఎగ్జిబిషన్ను పరిశీలిస్తున్న కేంద్ర కమిటీ బృందాన్ని స్థానిక ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. తుఫాను ప్రభావంతో నియోజకవర్గంలో దెబ్బతిన్న ప్రాంతాలలో స్వయంగా పర్యటించి పరిశీలించి రూపొందించిన పూర్తిస్థాయి నివేదికలను కేంద్ర కమిటీ సభ్యులకు అందించినట్లుగా వివరించారు. దెబ్బతిన్న ప్రాంతాల పునరుద్ధరణకు త్వరితగతిన చేయూత అందేలా చర్యలు తీసుకోవాల్సిందిగా వారిని కోరినట్లుగా తెలిపారు.

## సాంస్కృతిక వికాసానికి జలమే ఆధారం





**గుంటూరు నవంబర్ 11 ( లక్ష్యం న్యూస్)**
భారతీయ సాంస్కృతిక వికాసానికి జలమే జీవనాధారం అని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నగర శివారులోని వెంగళయపాలెం చెరువును లాంచనంగా ప్రారంభించారు. కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో పునరుద్ధరించిన ఈ చెరువును మరింతగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. తొలుత రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ,కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ,రాష్ట్ర గ్రామీణఅభివృద్ధి శాఖ కార్యదర్శులు ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్,ఎమ్మెల్యేలు రామాంజనేయులు ,నసీర్ అహ్మద్ ,గల్లా మాధవి ,కలెక్టర్ అన్సారియా, కమిషనర్ శ్రీనివాసులు తదితరులతో కలిసి వెంగళాయపాలెం చెరువును పరిశీలించారు.చెరువు గట్టుపై ఉన్న వినాయక, శ్రీ పోలేరమ్మ అమ్మవార్ల గుళ్ళలో దైవ దర్శనం చేసుకున్నారు .చెరువులోని నక్షత్ర వనంలో మొక్కలు నాటారు. .అలాగే వాకింగ్ ట్రాక్ను పరిశీలించారు. పునరుద్ధరించబడిన బావిని కూడా పరిశీలించారు. చిన్నారుల కోసం నిర్మించిన పార్కులో సేద తీరారు .ఓపెన్ థియేటర్ను పరిశీలించారు .ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, కందుల దుర్గేష్ మాట్లాడారు. ప్రధానమంత్రి పంచాయతీ ప్రేరణ పథకం కింద దేశంలోని చెరువులను ఆహ్లాదకర, సాంస్కృతిక కేంద్రాలుగా ,జల వనరులుగా తీర్చిదిద్దేందుకు వెంగళాయపాలెం పార్కు నమూనాగా నిలుస్తుంది అన్నారు. ప్రధానమంత్రి మోడీ, కూటమి ప్రభుత్వ నేత చంద్రబాబు సహకారం, సమన్వయంతో రాష్ట్రంలోని, అలాగే దేశంలోని చెరువుల అన్నిటిని కూడా, అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. చెరువుల సంరక్షణ ద్వారా జల సంరక్షణ ,మట్టి నాణ్యత, భూసారం పెరుగుతుందన్నారు. కొండవీటి ప్రవాహం ద్వారా వెంగళాయపాలెం చెరువుకు నీరు ప్రవహిస్తుందని చెప్పారు .చెరువును మరింత సుందరీకరణతో తీర్చిదిద్దుతామనిశివరాజ్ సింగ్ చౌహాన్ ,పెర్మసాని చంద్రశేఖర్, కందుల దుర్గేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ప్రకటించారు.

## ఆధునిక విద్యాప్రదాత అబుల్ కలాం




గుంటూరు నవంబర్ 11 లక్ష్యం న్యూస్ :స్వాతంత్ర భారత తొలి విద్యామంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి వెలకట్టలేనిదని ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు. మంగళవారం శ్రీనివాసరావు తోటలోని తన కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు ,కుటమి నాయకులతో కలిసి అబుల్ కలాం 138 జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూ ముస్లింల ఐక్యతకు, సామరస్యానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. విద్య ద్వారాసామాజిక అసమానతలు తొలగించిన మహనీయుడు మౌలానాఅబులకలాం ఆజాద్ అనిమాధవి స్లాగించారు. అబుల్ కలాం బాటలో అందరం పయ యనిద్దామని పిలుపునిచ్చారు .ఆయన ఆశయ సాధనకు కుటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాధవి ఉదహరించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం 12-11-2025

# మున్సిపల్ కార్యాలయంలో మౌలానా అజాద్ జయంతి వేడుకలు



**మాచర్ల, (లక్ష్యం న్యూస్)**

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు ఈ కార్యక్రమానికి హాజరై, మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మౌలానా ఆజాద్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు, ముఖ్యంగా దేశంలో విద్యాభివృద్ధి కోసం, ఆధునిక విద్య పునాదుల కోసం ఆయన చేసిన కృషి అపారమైనదని కొనియాడారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి త్యాగాలు, విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి" అని కమిషనర్ వేణుబాబు ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయానికి చెందిన డీఈ సుభాని , ఆర్ఓ , ఇతర మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జగన్ పై ధ్వజమెత్తిన పెమ్మసాని



**గుంటూరు నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)**

.మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట కల్తీ ,మనసు కల్తి ,ఆఖరికి మనిషి కూడా కల్తీయే. అభివృద్ధి పేరు చెప్పి అవినీతికి పాల్పడటం, ఆయన నైజం, స్వార్థ రాజకీయాల కోసం ప్రజల సొమ్మును వినియోగించడం ఆయన లక్షణం ,ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి ప్రజా సొమ్మును ,ప్రభుత్వ ఖజానాను దోపిడీ చేయడమే జగన్ అంతిమధ్యేయం. అటువంటి వ్యక్తిబుద్ధినిప్రజలుగ్రహించి విశ్వాసంలోకి తీసుకోకుండా ఓడించి ఇంటికి పంపారు ప్రస్తుతం సత్యం ,సేవ, సమర్థతను ప్రజలు విశ్వసిస్తున్నారు. ప్రజా విశ్వాసానికి ప్రత్యేకగా ఎన్డీఏ, కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.. దేశంలోనూ రాష్ట్రంలోనూ అలాగే గుంటూరు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తుంది.. ప్రతిపక్ష వైసిపిని ప్రజలు చేత్కరిస్తున్నారంటే అందుకు కారణం ఆయన నడిపిన గత పాలనే నిదర్శనమని కేంద్రమంత్రిపెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వెంగళాయపాలెం వాటర్ షెడ్ సదస్సులో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు .మాజీ ముఖ్యమంత్రి జగన్ పై ఆయన విరుచుకుపడ్డారు. కల్తీ ,అవినీతి వైసీపీని ప్రజలుమళ్లీ దూరం పెట్టాలనిపిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమికి మద్దతు పలకాలని చంద్రశేఖర్ కోరారు. ఇదిలా ఉండగా ఎన్నడూ లేని విధంగా జగన్ పై ఆయనచేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకాలం రేపాయి.

# దక్షిణ నియోజకవర్గం జనసేన కార్యాలయంలో

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో పాల్గొన్న:ఎమ్మెల్యే వంశీకృష్ణ




**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి నవంబర్ 11 ::**

విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నగర కార్యాలయంలో అజాద్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా లిసౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ లి స్వాతంత్ర్య సమర యోధులని, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి అయినా మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేమాని కొనియాడారు, అనంతరం రెహమాన్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరని. అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిన్యుడని అన్నారు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసారని అన్నారు, అలాగే 39 వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ షాదిక్ మాట్లాడుతూ అబ్దుల్ కాలం అజాద్ మంచి విద్య వెత్త అని, భారత విద్య రంగం లో అనేక మార్పులు తీసుకోని వచ్చారన్నారు, ఈ కార్యక్రమంలో సౌత్ జనసేన ఇంచార్జి శివ ప్రసాద్ రెడ్డి, 32 వార్డ్ కార్పొరేటర్ కందుల నాగరాజు, 36 వార్డ్ కార్పొరేటర్ మాసిపోగు రాజు,42 వార్డ్ కార్పొరేటర్ ఆళ్ల శ్రీను, 33 వార్డ్ కార్పొరేటర్ జి.కె, స్వచ్ఛ భారత్ కార్పొరేషన్ మెంబెర్ లక్ష్మి చౌదరి, కనీస వేతన సంఘం కార్పొరేషన్ మెంబెర్ తెలుగు లక్ష్మి, మహిళా కోఆర్డినేటర్ అమరాపు దుర్గ, 39 జనసేన నాయకురాలు కొల్లి సింహాచలం, జనసేన నాయకులు దువ్వి గోవింద్, వార్డ్ ప్రెసిడెంట్స్, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



# నేడు మాచర్లలో 160 మంది లబ్ధిదారులకు గృహాల మంజూరు పత్రాలు

## పీఎంఏవై 2.0 కింద లబ్ధిదారులకు అందజేయనున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

**మాచర్ల, (లక్ష్యం న్యూస్ )**

మాచర్ల పురపాలక సంఘం పరిధిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) 2.0 పథకం కింద మొదటి విడతలో 160 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ అనుమతి మంజూరు పత్రాలను పంపిణీ చేయడానికి మున్సిపల్ కార్యాలయం సన్నద్ధమైంది. ఈ పత్రాల పంపిణీ కార్యక్రమం నేడు బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో నిర్వహించనున్నట్లు పురపాలక సంఘం కార్యాలయం ఒక



ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరై, అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా అనుమతి మంజూరు పత్రాలను అందజేయనున్నారు. కావున, వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మదర్ సాహెబ్, హౌసింగ్ ఏఈ మరియదాసు అధికారులు పాల్గొన్నారు.

# 12 సాయంత్రం నాటికి భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు పూర్తికావాలిం

## అధికారులకు నిర్దేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్






**విశాఖపట్టణం లక్ష్యం ,న్యూస్ నవంబర్ 11**

ఈ నెల 14, 15వ తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు 12వ తేదీ సాయంత్రం నాటికి పూర్తికావాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నిర్దేశించారు. ఎక్కడా ఎలాంటి సమన్వయ లోపం రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టరేట్లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో పేర్కొన్నారు. సదస్సులో భారత ఉప రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు భాగస్వామ్యం కానున్నారని, కావున పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన సదస్సు 14, 15వ తేదీల్లో జరగనుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజుల ముందుగానే ఈ నెల 12వ తేదీ రాత్రికి నగరానికి చేరుకుంటారని చెప్పారు. 13వ తేదీ సీఐఐ, రాష్ట్ర స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమవుతారని, ప్రాథమిక స్థాయి సమావేశాలు నిర్వహిస్తారని, సాయంత్రం అతిథులతో కలిసి గాలా డిన్నర్లో పాల్గొంటారని, కావున అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సు నిర్వహణలో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. సాధ్యమైనంత వరకు డెలిగేట్ కిట్లను రిజిస్ట్రేషన్ సమయంలోనే అందజేయాలన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్ ఉండదని స్పష్టం చేశారు. శంకుస్థాపనలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. వీఐపీ, వీవీఐపీ పార్కింగ్, ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా, ఇంటర్నెట్ వసతి కల్పించాలని చెప్పారు. ఎక్కడికక్కడ విరివిగా మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే అతిథులకు సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కళాబృందాల నృత్యాలతో ఆత్మీయ స్వాగతం పలికాలని పేర్కొన్నారు. అన్ని విభాగాల అధికారులు 12వ తేదీ సాయంత్రం నాటికి ఏర్పాట్లు పూర్తి చేసుకొని డ్రై రన్ నిర్వహించుకోవాలని సూచించారు. కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్, పోలీసు విభాగాల అధికారులు భద్రతాపరమైన చర్యల్లో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని విషయాల్లో సమన్వయం చేసుకోవాలన్నారు రేంజ్ -1 డీఐజీ గోపానాథ్ జెట్టీ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషన్ కేతన్ గార్గ్, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ చందోలు, సత్తిబాబు, లతామాధురి, వెంకటరత్నం, వివిధ విభాగాల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, సీఐఐ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం

## : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్ళ వెంకటప్ప రెడ్డి

**కొల్లిపర నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)**



బొమ్మువాని పాలెం : ఇకపై పార్టీ కార్యకర్తలకు తప్పకుండా మేలు జరుగుతుందని పార్టీ గ్రామ, వార్డు కమిటీల నియామకంలో భాగంగా మండల పరిధిలోని బొమ్మువాని పాలెం గ్రామంలో నిన్న రాత్రి ముఖ్య నేతలు సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిటీలను వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్ళ వెంకటప్ప రెడ్డి మాట్లాడుతూ గతంలోలా కాకుండా పార్టీ తప్పకుండా ప్రతి కార్యకర్తను గుర్తించే పనిలో ఉందన్నారు. ప్రతి గ్రామంలో కమిటీల ఏర్పాటు పూర్తయిన తర్వాత ఐడి కార్డులు ఇస్తారని ప్రతి కార్యకర్త వివరాలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాష్ బోర్డులో ఉంటాయన్నారు. వైఎస్సార్సీపి గత 5 ఏళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి అందించటం జరిగిందన్నారు. మండల, గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలను పటిష్టంగా నియమించి వారి ద్వారా గ్రామాల్లో సంక్షేమం అందించి పార్టీ బలోపేతం చేయటం జరుగుతుందన్నారు. మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇప్పుడు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలకే పరిపాలనలో నిర్ణయాధికారం ఉంటుందన్నారు. అన్ని గ్రామలలో పార్టీ సీనియర్ నాయకులు వారి గ్రామాల్లో సమర్ధులతో కూడిన కమిటీలను నియమించుకోవాలని సూచించారు. కమిటీలు పూర్తయిన తర్వాత కమిటీ సభ్యులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. కమిటీ పరిశీలకులుగా ఆళ్ల శివ నాగిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళం వెంకటప్ప రెడ్డి, అబ్బర్వర్లు, ఆళ్ల నాగిరెడ్డి మరియు అవుతూ నగేష్ రెడ్డి, అవుతూ పోతు రెడ్డి, వంగ సుధాకర్ రెడ్డి అవుతూ శేఖర్ రెడ్డి, అత్తలూరి రమేష్, గ్రామ సర్పంచ్ గుంటుపల్లి జమున పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైనారిటీ వెల్ఫేర్ డే -జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహణ




**విశాఖపట్నం,లక్ష్యం ప్రతినిధి నవంబర్ 11:**

డాక్టర్ అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ వెల్ఫేర్ డే వేడుకలు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించబడ్డాయి. కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనందపురం మండలంలోని పీకేరు గ్రామంలో నాలుగు ఎకరాల భూమిలో ముస్లింలకు బరియల్ గ్రౌండ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పెందుర్తిలో భూమి కేటాయింపుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. మైనారిటీ సొసైటీకి సంబంధించిన భూములు సెక్షన్ 22ఏలో ఉండగా, వాటిని విడిపించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మధురవాడలో ఉన్న బరియల్ గ్రౌండ్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే మైనారిటీ మతపెద్దల కోసం వివిధ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ అబుల్ కలాం ఆజాద్ విద్యారంగంలో తీసుకువచ్చిన సంస్కరణలు ఎంతో ప్రేరణాత్మకమని, వాటిని సమాజ అభివృద్ధికి మార్గదర్శకంగా తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ శాఖ కార్యదర్శి శ్రీ నజీర్ , కార్పొరేటర్ సాధిక్, టీడీపీ జిల్లా కార్యదర్శి శ్రీ గౌస్ మహమ్మద్, డీఎంవో శ్రీమతి సత్య పద్మ, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ సుభాని, మాజీ కార్పొరేటర్ ఎం.డి. రఫీ,మతపెద్దలు పాల్గొన్నారు.

# అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు



**నరసరావుపేట నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయం నందు విద్యా మేధావి, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యామంత్రిగా గుర్తింపు పొందిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ చరిత్రలో అజరామరమైన వ్యక్తిత్వం. ఆయన కేవలం స్వాతంత్ర్య సమరయోధుడే కాదు, విద్య,సాహిత్యం, సామాజిక సమానత్వం రంగాల్లో విశేష కృషి చేసిన మహానుభావుడు. అని ఆయన ఆలోచనలు, కృషి, త్యాగం మనందరికీ స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. ఆజాద్ ప్రతి భారతీయుడు విద్యావంతుడిగా మారాలని కలగన్న నాయకుడు. ఆయన ఆలోచనలు మన దేశ విద్యా వ్యవస్థకు పునాది వేశారు. నేడు మనం పొందుతున్న విద్యా అవకాశాలు ఆయన చూపిన మార్గదర్శన ఫలితం. పేదరికం, నిరక్షరాస్యత అనే అంధకారాన్ని తుడిచివేయడానికి విద్యే ఆయుధమని ఆయన స్పష్టంగా చెప్పిన మాటలు ఇప్పటికీ సమాజానికి మార్గదర్శకం అని ఎస్పీ తెలిపారు. నేటి యువత మౌలానా ఆజాద్ తాత్విక ఆలోచనల నుండి ప్రేరణ పొందాలి. సమాజ అభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమవుతుంది. ప్రతి పిల్లవాడు విద్యకు దూరం కాకుండా ఉండేలా తల్లిదండ్రులు, గురువులు, ప్రభుత్వ వ్యవస్థ అందరూ కలసి కృషి చేయాలి అని, అలాగే పోలీసులు కూడా విద్య మరియు సామాజిక అవగాహన కార్యక్రమాల్లో భాగం కావాలని ఆయన సూచించారు. "పోలీసు ఉద్యోగులు కేవలం చట్టాన్ని అమలు చేసే వారే కాకుండా, సమాజానికి మార్గదర్శకులు కూడా. మనం విద్య, క్రమశిక్షణ, నీతి వంటి విలువలను ప్రజల్లో నాటే బాధ్యత కలిగి ఉన్నాం. మౌలానా ఆజాద్ సేవలను స్మరించడం అంటే ఆయన చూపిన మార్గంలో నడవడం" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జెవి.సంతోష్, వెల్ఫేర్ ఆర్ఐ ఎల్.గోపీనాథ్, పోలీసు సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాట ఫలితంగానే పేదలకు పట్టాలు


రొంపిచర్ల నవంబర్ 11( లక్ష్యం న్యూస్) గత రెండు దశాబ్దాలుగా భూస్వాముల ఆధీనంలో ఉన్న భూములను విడిపించి పేదలకు పట్టాలి ఇచ్చేందుకు తాము చేసిన పోరాటమే కారణమనిరాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ అన్నారు.కెసిఆర్ఐ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కూకట్పల్లి ప్రసాద్ మాట్లాడారు. నగరికల్ రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామంలో పేదలకు ఇచ్చిన పట్టా భూముల్లో డివాస స్థలం ఏర్పాటు చేసుకోకపోవట వలన భూస్వాములు దానిని ఆక్రమించుకొని సాగు చేసుకుంటూ గత 20 సంవత్సరాల నుండి అనుభవిస్తున్నారు లబ్ధిదారులు వద్ద ఎటువంటి పట్టా గాని ఏ ఎటువంటి ఆధారాలు గాని లేకపోవటం వల్ల ఆ యొక్క నక్కల కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ కలెక్టర్ గారికి ఆర్డిఓ గారికి కుల సంఘాలు దగ్గరకు రాజకీయ పార్టీలు ఆశ్రయించి 15 సంవత్సరాల నుంచి అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారు ఈ క్రమంలో ఏసిఆర్ఐ సమస్త మరియు ఆశ్రయించగా 17 రోజుల్లో పట్టాలను వాళ్లకి ఇప్పించడం జరిగింది. ఇటువంటి పోడాటాలు కానీ ఎటువంటి ఆందోళనలు గాని లేకుండా రాజ్యాంగ నిబంధనలను అధికారులకు అవగాహన కల్పించి ఆ పట్టాలు ఇప్పించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కుందా శ్యాంప్రసాద్ జిల్లా అధ్యక్షులు నిరీక్షణ రావు సత్తనపల్లి ఇంచార్జి చల్లా శ్రీనివాసరావు తదితరులు మరియు ఆ యొక్క లబ్ధిదారులు పాల్గొని ఈ సమావేశమైన ముందు మాట్లాడటం జరిగినది సమస్య యొక్క వెన్నపాన్ని మన్నించి లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన రొంపిచర్ల మండల తాసిల్దారు మరియు డిప్యూటీ తాసిల్దారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# పర్యాటకులారా ద్విచక్ర వాహనాలు నడిపేవారు జాగర్త..

**- తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి**

**- రూరల్ సీఐ శ్రీనివాసరావు..**






**బాపట్ల రూరల్ నవంబర్ 11(లక్ష్యం న్యూస్)**

సూర్యలంక తీరానికి విచ్చేసిన పర్యాటకులకు రోడ్డు ప్రమాదాలపై మరియు వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో భాగంగా రూరల్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు నడపకూడదని, అధిక ప్రమాదాలు మద్యం సేవించడం వల్లే జరుగుతున్నాయని తెలియజేశారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని తెలియజేశారు. కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ను ధరించే వాహనాలు నడపాలని తెలిపారు. మైనర్లుకు వాహనాలు ఇవ్వరాదని,తల్లిదండ్రులు కూడా దీనిపై శ్రద్ధ వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కమిటీల ప్రమాణస్వీకారోత్సవాన్ని విజయవంతం చేయండి

**- ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఎమ్మెల్యే జూలకంటి,**



**మాచర్ల : నవంబర్ 11 మంగళవారం ( లక్ష్యం న్యూస్ )**

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అదేశాల మేరకు నియోజకవర్గంలో నూతన కమిటీల ప్రమాణస్వీకారోత్సం నేడు అనగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మానుకొండ కళ్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమానికి నూతనంగా ప్రమాణస్వీకారం చేయనున్న మండల, గ్రామ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా పండుగులా నిర్వహించే కమిటీల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా యూనియన్ బ్యాంక్ 107వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు.



మేనేజర్ మానస కు కేక్ తినిపిస్తున్న ఎమ్ ఎమ్ భాస్కరరావు.

**కర్లపాలెం నవంబర్ 11 లక్ష్యం న్యూస్.**

యూనియన్ బ్యాంక్ కర్లపాలెం శాఖ లో 107వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు మంగళవారం మేనేజర్ కె. మానస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మానస మాట్లాడుతూ 1973 వ సంవత్సరం లో కర్లపాలెం లో యూనియన్ బ్యాంక్ స్థాపించామని, దాదాపు 30000 వేల మంది ఖాతాదారులతో,300 కోట్ల వ్యాపారం కొనసాగుతుంది అన్నారు. ఈ సందర్భంగా రీజనల్ హెడ్ మాధురి, ఎమ్ డి అండ్ సీఈఓ ఆశిష్ పాండే,ఖాతాదారులకు వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు పాల్గొని మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1919 లో 4బ్రాంచ్ లతో ప్రారంభించి నేటికి దాదాపు 8621 బ్రాంచ్ లు ,8910 ఏ టి ఎమ్ ల తో దేశం మొత్తం విస్తరించి ఉన్నాయి అన్నారు.చిన్న వృత్తి, వ్యవసాయ దారులకు, చేతి వృత్తుల వారికి, స్వయం సహాయక సంఘాల కు,చిన్న ,పెద్ద పరిశ్రమలకు మొదలైన అనేక రంగాల వాటికి యూనియన్ బ్యాంక్ ఆర్థిక సాయం అందిస్తూ దేశ ఆర్థిక,సామాజిక అభివృద్ధికి కృషి చేస్తుంది అన్నారు.ప్రస్తుత ఎమ్ డి ,సీఈఓ ఆశిష్ పాండే వివిధ రంగాల లో బ్యాంక్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. సిబ్బంది కృషి తోనే బ్యాంక్ నేడు ఇంత స్థాయి కి చేరుకుంది అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘము అధ్యక్షులు గుండ్రెడ్డి శివ, డిప్యూటీ మేనేజర్ స్రవంతి ,సిబ్బంది శ్రీనివాసరావు, భాను అనీషా,సందీప్,జగదీష్ కుమార్,మహేష్,గోపి,జనకమహారాజ్, ప్రసాద్, జ్యోతి,బ్యాంక్ మిత్రాలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం అజాద్ జన్మ దినోత్సవం పాల్గొన్నవిజయనగరం జిల్లా ఎస్పీ: ఎ.ఆర్.దామోదర్,

**విజయనగరం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 11::**

విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో "మైనారిటీస్ వెల్ఫేర్ డే" ను నవంబరు 11న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిధిగా హాజరై, మౌలానా అబుల్ కలాం అజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ - స్వాతంత్ర్య సమర యోధుడుగా, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖమంత్రిగా మౌలానా అబుల్ కలాం అజాద్ 11సంవత్సరాలు నిర్విరామంగా పని చేసి, జాతీయాభివృద్ధికి, విద్యారంగాన్ని బలోపేతంచేసేందుకు విశేషంగా కృషి చేసారన్నారు. అటువంటి మహనీయుని జన్మ దినాన్ని "జాతీయ విద్యా దినోత్సవం" గాను "మైనారిటీస్ వెల్ఫేర్ డే" గాను నిర్వహించుకుంటున్నామన్నారు. తొలి విద్యాశాఖామంత్రిగా మౌలానా అబుల్ కలాం అజాద్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, అటువంటి



మహనీయునుడును స్మరించుకోవడం భారత పౌరులుగా మనందరి కర్తవ్యమని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐ అంబేద్కర్, డిసిఆర్ బి సిఐ కే.కుమార్ స్వామి, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు,



టి.శ్రీనివాస రావు, ఆఫీసు సూపరింటెండెంట్లు టి.రామకృష్ణ, వెంకటలక్ష్మి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, మౌలానా అబుల్ కలాం అజాద్ చిత్ర పటానికి పూలను సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

## వెనుకబడిన పల్నాడు వాసిగా గర్వపడుతున్నాను

# - బిఏపీ ఎస్సీ కమిషన్ మెంబర్ గా అవకాశం పెద్దల ఎస్ వరం!

**దుర్గి : నవంబర్ 11 మంగళవారం (లక్ష్యం న్యూస్)**

వెనుకబడిన పల్నాడువాసిగా దక్కిన గౌరవప్రదమైన పదవికి తానేంతగానో గర్వపడుతున్నానని ఏపీ ఎస్సీ కమిషన్ మెంబర్ గా ఎంపికాబడిన మేకల భిక్షం అలియాస్ దాస్ మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కోటి మందిలో ఒక్కరిని మాత్రమే వరించే రాజ్యాంగబద్ధమైన ఎస్సీ కమిషన్ లో తనకు చోటు కల్పించడం దేవుడిచ్చిన వరంలా భావిస్తున్నాని స్పష్టం చేశారు. ఈ పదవి బాధ్యతలకు ఎంపిక చేసిన ఏపీ ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, గౌరవ మాన్యశ్రీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, గౌరవ మాన్యశ్రీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలానే పదవికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి, ప్రోత్సహించిన మాచర్ల శాసన సభ్యులు మాన్యశ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ఎంతగానో రుణపడి ఉంటానని మేకల పేర్కొన్నారు. అలానే తాను ఈ స్థాయికి రావడానికి వెన్నంటే ఉండి ముందుకు నడిపించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యుత్ సేవలలో అధికారులు వినియోగదారులను ఇబ్బందులు పెట్టవద్దు

## : విద్యుత్ అదాలత్ చైర్మన్ మాజీ జిల్లా సెషన్స్ జస్టిస్ ఎన్. విక్టర్ ఇమ్మానుయేల్



తెనాలి నవంబర్ 11, లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో: విద్యుత్ వినియోగదారులను ఇబ్బందులపాలు చేయడం మంచిది కాదని, సాధ్యమైనంత వరకు వారికి వచ్చిన సమస్యలను, త్వరితగతిన పరిష్కరించాలని, విద్యుత్ ఆధాలత్ చైర్మన్ మాజీ జస్టిస్ ఎన్. విక్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. మంగళవారం స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి, తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అక్కల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. విద్యుత్ ఆదాలత్ అవగాహన కార్యక్రమంలో విక్టర్ ఇమ్మానుయేల్ విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీటర్ ఎవరి పేరు మీద ఉందో ఆ వ్యక్తి చనిపోతే, వెంటనే సంబంధిత వ్యక్తుల పేర్లు పై మీటర్ ను బదిలీ చేయాలన్నారు. బిల్లు చెల్లించలేదని, ఎప్పటికప్పుడు కనెక్షన్ కట్ చేయడం చేయకూడదని,రెండేళ్ల వరకు వారికి అవకాశం ఉందని అన్నారు. మీటర్ మంజూరైన వ్యక్తికి నిర్నిత కాలంలో అమర్చకపోతే, గడువు తేదీ నుండి రోజుకు వంద రూపాయలు వినియోగదారునికి చెల్లించవలసి ఉందని, అధికారులు ఈ విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెనాలి పట్టణ పరిసరాల అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడు,న్యాయవాది దరిశి శివకోటేశ్వరరావు, సంఘ సభ్యులతో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కొలకలూరు గ్రామానికి చెందిన మల్లవరపు చిన్ని కాలం చెల్లిన నేపథ్యంలో, తక్షణమే వారి కుటుంబ సభ్యుల పేరు నమోదు చేయాలని, అదేవిధంగా వారికి ఎక్కువ రీడింగ్ తో వచ్చిన బిల్లు విషయంలో మల్లవరపు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి, సక్రమమైన బిల్లు న్యాయబద్ధంగా సవరించాలని, అధికారులను ఆదేశించారు. పలువురు వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి అప్పటికప్పుడు ఆయన పరిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సాంకేతిక సభ్యులు, డి. కృష్ణా నాయక్, జిల్లా పర్యవేక్షక అధికారి,సిహెచ్. రమేష్, ఆర్థిక సభ్యులు, ఆర్.సి. హెచ్. శ్రీనివాసరావు, స్వతంత్ర సభ్యులు, శ్రీమతి ఎ.సునీత, ఏడిఈ బోరుగడ్డ అశోక్ కుమార్, రూరల్ ఏఈ, తోట వెంకట్రావు,వివిధ శాఖల అధికారులు, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి







- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య పిలుపు
- నవంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**నరసరావుపేట నంబర్ 11 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్నాడు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఎస్ వెంకటసుబ్బయ్య , ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వెలుగు రాధాకృష్ణ మూర్తి లను సన్మానించి అనంతరం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారులు వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాన్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని తీవ్రంగా ఏఐటీయూసీ ఖండిస్తున్నామని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారు ఏఐటియుసి ప్రతిఘటిస్తామని అదేవిధంగా దేశ సంపదను ఆదాని అంబానీలకు తాకట్టు పెడుతున్నారని తాను అధికారులు వచ్చిన తర్వాత నల్లధనాన్ని తీసుకొస్తానని ప్రజలకు పంచుతామని మాయ మాటలు చెప్పి ఎన్నో హామీలు ఇచ్చి హామీలను విస్మరించారని అదేవిధంగా ప్రపంచ వ్యాప్తంగా కార్మిక సంఘాలు పోరాటం చేసి 8 గంటల పని దినాన్ని సాధించు కుంటే ఈరోజు భారతదేశంలో 12 గంటలు నుంచి పని దినా దినాలు అమలు చేయాలని అమలు చేయాలని కోరటం దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాలు ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరుగుతుందని కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా ఏఐటీయూసీ అధ్యక్షుడు వి.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఏఐటియుసిని మరింత బలోపేతం చేయాలని సంఘటిత కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటాలకి కార్మికులందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈనెల 16వ తేదీన గుంటూరులో జరిగే భవన నిర్మాణ కార్మిక ప్రాంతీయ సదస్సుని జయప్రదం చేయాలని భావన నిర్మాణ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటియుసి అధ్యక్షులు కొమర వెంకటరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, ఏఐటియుసి జిల్లా నాయకులు మాచర్లచారమ్మ బాబురావు, కాసా సాంబయ్య, పేలురీ రామారావు వందనం రాజు, ఎస్.కె చిన్న జాను సైదా, ఆర్ అంజిరెడ్డి యువరాజు ఏసోబు కంబాల శ్రీనివాసరావు జక్రం డేవిడ్ దీనమ్మ ఎల్లారావు యాసిన్ నాగేశ్వరావు వెంకటేశ్వరరావు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి అంతంలో దైవ సేవకులు ముఖ్యపాత్ర పోషించాలి డాక్టర్ పల్లికొండ రవికుమార్

తెనాలి నవంబర్11(లక్ష్యంన్యూస్)మండలం లోని పెదరావూరు ఇంద్రానగర్ రెండవ లైన్ లో మంగళవారం ఏర్పాటుచేసిన దైవ సేవకుల సమావేశంలో పాల్గొన్న తెనాలి టిబి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగారవికుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటువ్యాధి అని ఒకరి నుండి మరొకరికి గాలి ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుందనిక్షయ వ్యాధి సోకితే రెండు వారాల మించి దగ్గు,జ్వరం, బరువు తగ్గిపోవటం,ఆకలి లేకపోవడం,చాతి ఎక్స్ రే లో మార్పు రావడం,శరీర భాగాల్లో వాపు రావటం వంటి లక్షణాలు కనబడతాయని వీటిలో ఏ ఒక్కటి ఉన్న క్షయ వ్యాధిగా అనుమానిస్తామని తెలియజే సారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి రెవరెండ్ భాను ప్రసాద్ మాట్లాడుతూ క్షయ వ్యాధికి అంతం చేయడానికి ప్రభుత్వం చేసే కార్యక్రమంలో స్థానికంగా దైవ సేవకులు సహకరించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెనాలి రూరల్ మండల పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,దైవ సేవకులు, దైవ సేవకురాలు వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్త శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక



# గర్భస్థ నవజాత శిశువుకు పునర్జన్మ ప్రసాదించిన ఆస్టర్ రమేష్ వైద్యశాల బృందం





గుంటూరు నవంబర్ 11 (లక్ష్యం న్యూస్‌ఫిరంగిపురానికి చెందిన ప్రత్యూష అనే ఓ గర్భిణీకిప్రసవానికి ముందు, ప్రసవనంతర నవజాత శిశువుకు అరుదైన వైద్యం అందించి ,తల్లి బిడ్డల పాలిట వరంలా నిలిచారు, గుంటూరు నగరం పాలెం ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులు. సుమారు 24 వారాలపాటు సుధీర్ఘ ,సమిష్టి చికిత్స అందించి ,వారికి ప్రాణదాతలుగా నిలిచారు. మంగళవారం రమేష్ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, తల్లి బిడ్డలకు అందించిన నియో నేటల్ చికిత్స విధానాన్ని వివరించారు. రాష్ట్రంలోనే ఏ హాస్పిటల్ వైద్యులు సాహసించని ఇటువంటి వైద్య చికిత్సను తాము అందించినట్లు వెల్లడించారు. ఫిరంగిపురానికి చెందిన ప్రత్యూష అనేగర్భిణి రెండు, మూడు హాస్పిటల్స్ తిరిగిన అనంతరం ,సిజేరియనైనా, అనంతరం నవజాత శిశువుకు ఊపిరితోత్తుల సమస్య ఉన్న పరిస్థితులలో, తాము చికిత్స అందించి సక్సెస్ సాధించామని రమేష్ హాస్పిటల్ పీడియాట్రిక్ నెటాలజిస్ట్ డాక్టర్ అనిత చాగంటి ,డాక్టర్ మహేష్ అత్తోట, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ జ్యోతి ప్రకాష్ రెడ్డి ,హైరిస్క్ ప్రెగ్నెన్సీ అండ్ సీటల్ మెడికల్ స్పెషలిస్ట్ డాక్టర్ మంచి కంటి అనురాధ ,స్త్రీల ప్రసూతి వైద్య నిపుణులు భానుతేజ నిమ్మగడ్డ ,డాక్టర్ వసంత దాసరి వెల్లడించారు .డాక్టర్ అపూర్వ కడియాల, డాక్టర్ తస్వీర్ బేగం, డాక్టర్ భరత్ సిద్ధార్థ ,డాక్టర్ పవన్ లతోపాటు తల్లిశిశువుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. చికిత్స విధానాన్ని వివరించారు. గర్భస్థ దశకు ముందు బాధితురాలికి బ్లీడింగ్ సమస్యతో పాటు పలు సమస్యలు ఉత్పన్నమయ్యే అన్నారు. గర్భం అనంతరం నవజాత శిశువు కేవలం 700 గ్రాములు మాత్రమే బరువు ఉండటం, దాంతో పాటు ఊపిరితిత్తుల సమస్య పెరగడంతో వివిధ హాస్పిటల్స్ కు,ఆమె తిరిగినప్పటికీ ,ఎవరు చికిత్స అందించే సాహసం చేయలేదన్నారు. చివరకు తమ హాస్పిటల్కు సంప్రదిస్తేతమ వైద్య బృందం మొత్తం, గత 24 వారాలపాటు నిత్యం 24 గంటలుసమిష్టిగా కృషిచేసి ఆపరేషన్ సక్సెస్ చేయగలిగామన్నారు .అన్ని విభాగాల వైద్యులు, ఆయా విభాగాల్లో నిపుణులు, సమిష్టిగా రాత్రి పగలు శ్రమించి తల్లి బిడ్డలకు ప్రాణాపాయ పరిస్థితుల నుండి తప్పించామని ప్రకటించారు. ఇందుకు తమ వైద్యుల అంకితభావం నైపుణ్యం ,తల్లిదండ్రుల నమ్మకం కారణమన్నారు. భవిష్యత్తులో కూడా సమిష్టి బృందంతో మరిన్ని ఆపరేషన్లు నిర్వహించి సక్సెస్ సాధిస్తామని డాక్టర్ అనిత చాగంటి, డాక్టర్ అత్తోట మహేష్, డాక్టర్ మంచి కంటి అనురాధ, డాక్టర్ వసంత దాసరి, ప్రకటించారు. అనంతరం శిశువు తల్లి ప్రత్యూషమాట్లాడుతూ, తాను రెండు మూడు హాస్పిటల్ లో తిరిగినా, ప్రయోజనం లేకపోవడంతో చివరికి రమేష్ హాస్పిటల్ వైద్యులను సంప్రదించానన్నారు. వారు హాస్పిటల్లో చేర్చుకొని,ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందించి, తనకు బిడ్డకు ప్రాణాపాయ పరిస్థితుల నుండి తప్పించారని వైద్యుల

# “హాకర్స్ కబ్జా కొరల్లో విజయవాడ బీసెంట్ రోడ్ పరిసర ప్రాంతాలు”.




**N.T.R జిల్లా, నవంబర్, 11 (లక్ష్యం న్యూస్)**

N.T.R జిల్లా విజయవాడ నగరం నడి బొడ్డు గా చెప్పుకునే ఏలూరు రోడ్, బీసెంట్ రోడ్ లెనిన్ సెంటర్లు హకర్స్ చేతిలో ఆక్రమణ కు గురవుతున్న రోడ్లు రాజకీయ నాయకుల చేతుల్లో కొత్తగా దాదాపు 30 తోపుడు బండ్లు ఒక్కొక్క బండికి లెనిన్ సెంటర్ లో 500 చొప్పునఅదే బీసెంట్ రోడ్ లో అయితే 2000 రూపాయలు వరకు వసులు చేస్తున్న వైనం.ఒక వినియోగ దారుడు షాప్ కి వెళ్లి ఏదైనా వస్తువు కొనుగోలు చెయ్యాలంటే రోడ్ చుట్టు ప్రదక్షిణ చేయాల్సిందే. షాప్ మధ్యలో కాస్త చోటు ఇస్తే వెళ్ళిపోతామనిఅడగాలంటే కత్తి మీద సామె అని వాపోతున్న జనం.దిక్కు తోచని స్థితిలో వర్తకులు, వ్యాపారులు ఏ పార్టీ అధికారం లోకి వస్తే వాళ్ళు ఒక 20,30 బండ్లు, లేదా బల్లలు ఏర్పాటు చేసుకోవచ్చనే ధీమా. ఇలా ఆక్రమించుకుంటూ పోతే బెజవాడ కి దారేది అని భవిష్యత్తు లో రాబోవు తరం వెతుక్కోవాలేమో అని స్థానికులు అనుకుంటున్నారు.సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన కొత్తగా మళ్ళీ 15 తోపుడు బండ్లు గత కొంత కాలంగా ఖాళీ గా రోడ్ దాటడానికిఅడ్డంగా తాళలు వేసి అడ్డుగా ఉంచిన విధానం చుస్తే అద్దెకు బండ్లు ఇవ్వబడును, లేదా అమ్మబడును అనే సూచనప్రాయంగా తెలియాపారుస్తున్నట్టు ఉందన్నారు.హకర్స్ కి బ్రతకడానికి అవకాశం కల్పించడం హర్షించిందగిన విషయం.ప్రధానం గా గమనించాల్సిన విషయం ఏమిటంటే హకర్స్ ఎండ అనక, వాన అనక, కష్టపడేది మధ్యలో దళారీ వ్యవస్థ ని పోషించడానికేనా అని ఆవేదన చెందుతున్న పరిస్థితి మనం గమనించవచ్చు.దళరీ వ్యవస్థ పెట్రేగిపోతున్న పట్టింపుకు రాని అధికారగనం.ఏ పార్టీ వస్తే ఆ పార్టీ కి కొమ్ము కాస్తూపోతుంటే వీళ్ళు ఇంకెప్పుడు స్థానికులకు న్యాయం చేస్తారు. ప్రజలను ఆదుకుంటారన్న నమ్మకం పూర్తిగా సన్నగిల్లిందని అనుకుంటున్నారు.ఇలా అయితే నగరం లో టౌన్ ప్లానింగ్ నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థ ఉందా, లేదా ? అని అనుమానం వ్యక్తం చేస్తున్న స్టానికులు.!!!ఇప్పటికైనా కళ్ళు మూసుకున్న అధికారులు వారికి ఉన్నటువంటి అధికారాలను నాయకులకు కాకుండా ప్రజా క్షేమం కోసం ఉపోయోగిస్తారని ఆశవాహదృక్పదం లో వినియోగదారులు, వ్యాపారాలు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 72వ రోజు ప్రజాదర్బార్



– ప్రజలు, టీడీపీ కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి

– సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ

**మంగళగిరి నవంబర్ 11 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 72వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సాధ్యమైనంత త్వరగా అర్జీలు పరిష్కరించి అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులుఅక్రమ కేసులతో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వేధించారు– టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ హయాంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తనపై అక్రమంగా హత్య కేసు బనాయించి ఇబ్బందులకు గురిచేశాడని, దీంతో తీవ్రంగా నష్టపోయానని సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం శిరిగారిపల్లికి చెందిన కే.రవీంద్ర మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.– మాజీ సైనికుల సేవలను గుర్తించి కడప నగరం లేదా చింతకొమ్మదిన్నె మండలంలో 250 మంది మాజీ సైనికుల కుటుంబాలకు ఉచితంగా లేదా, ప్రభుత్వ నామమాత్రపు ధరతో పదెకరాల స్థలాన్ని కేటాయించి అండగా నిలవాలని కడపకు చెందిన జై జవాన్ మూచ్యువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.– అనంతపురం జిల్లా గుంతకల్లు 7వ వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన సురేష్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. రోడ్లు, డ్రైనేజీ సదుపాయం కల్పించడంతో పాటు విద్యా సదుపాయాలు మెరుగుపర్చాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.– వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన 4.86 ఎకరాల వ్యవసాయ భూమిని వైసీపీ నేతలు ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని కడప జిల్లా వేముల మండలం నల్లచెరువుపల్లెకు చెందిన కస్తూరి రామన్న మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. తమ భూమిని సాగుచేయకుండా అడ్డుకుంటున్నారని, సర్వే నిర్వహించేందుకు వచ్చిన అధికారులను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తమ భూమిని తిరిగి అప్పగించాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.– పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఏఎస్ఆర్ జిల్లా దేవీపట్నం, పూడిపల్లికి చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. దేవీపట్నంలో పునరావాస కాలనీ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. – భవన నిర్మాణ కార్మికురాలిగా పనిచేస్తున్న తన తల్లి గారు 9 నెలల క్రితం మరణించారని, నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కింద తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన కోడూరు అశోక్ విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. – పలు రాష్ట్రాల్లో ప్రజల నుంచి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన ఒంగోలుకు చెందిన మైత్రి ప్లాంటేషన్ అండ్ హార్టికల్చర్ రియల్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా, మద్దికెర మండలం, పెరవలికి చెందిన ఎమ్.రంగస్వామి మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.– వైసీపీ హయాంలో తొలగించిన దివ్యాంగ పెన్షన్ ను పునరుద్ధరించడంతో పాటు కష్టాల్లో ఉన్న తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయవాడ రాణిగారితోటకు చెందిన షేక్ గుల్జార్ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.– ఆప్కాస్ కింద ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం చేస్తున్న తాను రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయానని, అయితే పొరుగు సేవల ఉద్యోగి కావడంతో తనకు దివ్యాంగ పెన్షన్ అందడం లేదని గుంటూరు జిల్లా ఉప్పలపాడుకు చెందిన యు.భాస్కర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రేషన్ కార్డు పరిధిలో ఉండటంతో దివ్యాంగుడైన తన తండ్రికి కూడా వైసీపీ హయాంలో పెన్షన్ తొలగించారని వాపోయారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.– అనారోగ్యంతో బాధపడుతున్న తాను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందానని, ఎలాంటి ఆధారం లేని తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయవాడ జక్కంపూడికి చెందిన అన్నె వసుంధర మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# టిడిపి కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



తెనాలి నవంబరు11(లక్ష్యంన్యూస్) రాజ నీతిగ్నుడు,విద్యా వేత్త,స్వతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని టీడీపీ నేతలు కొనియాడారు.మంగళవారం స్థానిక రామలింగేశ్వర పేట లోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తు చేసుకున్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్టణ టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం ముదావహమని అన్నారు.భారత దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా విద్యా వ్యవస్థలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని, యువత మంచి ఉన్నత చదువులు చదివి ప్రయోజకులవడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్,షేక్ నాసర్,మొహిద్దీన్, కరిముల్లా, బాజీ,రబ్బానీ, ఖాసిం,నాగూర్ తదితరులు పాల్గొన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక కార్యాలయంలోస్థానిక బాలాజీ రావు పేట లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక సేవా ట్రస్ట్ కార్యాలయం నందు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి 137 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అక్కి దాస్ కిరణ్ కుమార్, ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదం సురేష్, బ్రదర్ ఆనందన్న, పినపాటి రవి కిరణ్, కామాదుల స్వామి, కుర్ర జస్వంత్ యాదవ్, నల్ల గండ్ల రవిచంద్ర, బండ్లమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 26 న రైతు ,కార్మిక వ్యతిరేక పాలన పై నిరసన




గుంటూరు నవంబర్ 11 (లక్ష్యం న్యూస్) మంగళవారం బ్రాడీపేట లోని పిఎర్రావు భవన్లో రైతు ,కార్మిక సంఘాల జిల్లా ఐక్య కార్యాచరణ సమావేశం జరిగింది .ఈ సమావేశం సిఐటియు జిల్లా కార్యదర్శి దండా లక్ష్మణ నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ కార్మిక, రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా, రైతులు ఆత్మహత్యలకు పాల్పడే విధంగా మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకురావడం,ఆ చట్టాలను విరమించుకునే అంతవరకు సంవత్సరం పాటు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టిన సంగతి అందరకి తెలిసిన విషయమే .అయితే నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డి దారిలో కొత్త చట్టాలతో దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ప్రయత్నం చేస్తున్నాడు. అదేవిధంగా నాలుగు లేబర్ కోడుల పేరుతో కార్మిక హక్కులను హరించే విధంగా కొత్త చట్టాలతో కార్మికుల పని దినాలను ఎనిమిది గంటల నుండి 13 గంటల వరకు పెంచారు అన్నారు. మహిళలు కూడా రాత్రిపూట పని వేళలు ఉండే విధంగా చట్టాలు రూపొందించడం జరిగిందన్నారు. దేశ సంపదను సృష్టించే కార్మికులు, రైతులు శ్రమను దోచుకొని పెద్దపెద్ద పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్రం బిజెపి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు .విదేశాల నుంచి ఎటువంటి పన్నులు లేకుండా భారతదేశానికి దిగుమతి అయ్యేవిధంగా రూపకల్పన చేశారన్నారు.పాడి పరిశ్రమ , మత్స్య పరిశ్రమను ,దేశవాలి పంటలను దెబ్బతీసి, భవిష్యత్తులో ఆహార గింజల కొరత ఏర్పడే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు.

ఈ దుర్మార్గ పరిపాలనకు దేశములోనే వ్యవసాయ రంగంపై ఆధారపడే ప్రజానీకం అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు, అసంఘటిత కార్మికులు వ్యతిరేకంగా మోడీ పీఠాన్ని బద్దలు చేయాలన్నారు.కావున ఈనెల 26వ తేదీన దేశవ్యాప్త పిలుపులో భాగంగా జరగనున్న జిల్లా కేంద్ర నిరసన కార్యక్రమాన్ని రైతులు, కౌలు రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులతో పాటు ప్రజానీకం పాల్గొనాలనితెలిపారు .ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కంచుమాటి అజయ్ ,ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ ,రైతు కూలి సంఘం నాయకులు వేల్పూరి నరసింహారావు, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఏఐఎఫ్టియు నాయకులు కూరపాటి రంగారావు ,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంజుల విటల్ రెడ్డి,కే. జగన్నాథం ,రైతు కూలీ సంఘం నాయకులు భాస్కరరావు , ఏఐవైఎఫ్ నాయకులు

# పిరమిడ్ ధ్యానం తో సంపూర్ణ ఆరోగ్యం పత్రీజీ పిరమిడ్ జగత్ ట్రస్ట్ చైర్మన్ శోభారాణి”

## – సాగర్ లో పత్రీజీ పిరమిడ్ ధ్యాన ఆశ్రమం ప్రారంభం



**విజయపురిసౌత్ : నవంబర్ 11 మంగళవారం (లక్ష్యం న్యూస్)**

పిరమిడ్ ధ్యానం సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పత్రీజీ పిరమిడ్ జగత్ ట్రస్ట్ చైర్మన్ శోభారాణి అన్నారు.మంగళవారం బ్రహ్మర్షి పితామహ పత్రీజీ మహా అవతరణ వేడుకలను పురస్కరించుకుని పిరమిడ్ మాస్టర్ సతీష్ ఆధ్వర్యంలో విజయపురిసౌత్ లో పరమిడ్ ధ్యాన ఆశ్రమం ప్రారంభించారు. పత్రీజీ పిరమిడ్ జగత్ ట్రస్ట్ చైర్మన్ శోభారాణి మాట్లాడుతూ శారీరక,మానసిక ప్రశాంతత కోసం పిరమిడ్ ధ్యానం చేయాలని సూచించారు.శాకాహారం తో ఆరోగ్యం,ఆనందం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామ పురవీధుల్లో శాకాహార ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జూలకంటి చిరంజీవి రెడ్డి,విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,మెట్రిక్ శ్రీను, రంగనాయకులు,ఉషా,జగదీష్ రెడ్డి,డా.శివ కుమార్,జ్ఞానేశ్వరి, రాంబాబు,ఘంటా ధనుంజయ రావు,పులుసు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జివియంసి 7వ వార్డు చంద్రంపాలెం గ్రామంలో

# చురుకుగా సాగుతున్న కోటి సంతకాల సేకరణ!

### బుధవారం తగరపువలస నుండి భీమిలి వరకు జరుగు బైక్ ర్యాలీ విజయవంతం చేయండి మజ్జి శ్రీనివాసరావు



మధురవాడ లక్ష్యం న్యూస్ నవంబర్ 11

మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కేంద్ర కమిటీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పిలుపు మేరకు గ్రేటర్ విశాఖపట్టణం 7వ వార్డు చంద్రంపాలెం గ్రామంలో సీనియర్ నాయకులు పిల్లా సూరిబాబు అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిమిత్తం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు పాల్గొన్నారు, ఈ సమావేశంలో పోతిన శ్రీనివాసరావు, పిల్లా సూరిబాబు మాట్లాడుతూ ప్రజా వైద్యం ప్రజల హక్కు అనే నినాదం తో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ చేయవద్దని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ పరంగా వైద్య కళాశాలలు ఉంటే ధనికులే కాకుండా ప్రతీ పేద, మధ్యతరగతి వారు కూడా వైద్య వృత్తిలోకి వెళ్లడం జరుగుతుందని జగన్మోహన్రెడ్డి గారి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సమన్వయకర్త పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు, సంతకాలు చేసిన ప్రతులను వార్డు నుండి నియోజకవర్గం ఇన్చార్జి చిన్న శ్రీను గారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా రేపు భీమిలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తగరపువలస నుండి భీమిలి వరకు జరుగు బైక్ ర్యాలీకి 7వ వార్డు నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,ఈరోజ జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 7వ వార్డు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పిల్లా సూరిబాబు, మాజీ సర్పంచ్ పిల్లా లక్ష్మణ, వార్డు ప్రధాన కార్యదర్శి పోతిన పైడిరాజు, వార్డు ప్రచార కమిటీ అధ్యక్షులు నాగోతి తాతారావు, స్టేట్ యూత్ సభ్యులు జగుపిల్లి నరేష్, మాజీ సర్పంచ్ పిల్లా లక్ష్మణ, పిల్లా వెంకటరమణ, పిల్లా చంద్రశేఖర్, పోతిన కనకారావు, పీస రామారావు, పిల్లా అప్పన్న, పిల్లా పోతరాజు, పిల్లా రమణ, పిల్లా అప్పారావు, బొల్లు అప్పారావు, నాగోతి ధర్మరాజు, పిల్లా సురేష్, వాంద్రాసి ఎల్లాజీ, గూడేల రాజు, పిల్లా అశోక్, పోతిన సత్తిబాబు, గుజ్జారి రాజు, పోతిన సందీప్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మండపేట నియోజకవర్గం చెన్నూరికి చెందిన దివ్యాంగుడికి మంత్రి లోకేష్ అండ

**– హామీ ఇచ్చిన విధంగా సొంత నిధులతో ట్రై స్కూటీ అందజేత**



**మంగళగిరి నవంబర్ 11 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడును అభినందించేందుకు కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం చెన్నూరు నుంచి పాలకొల్లుకు ఆటోలో వచ్చిన దివ్యాంగుడు మెర్ల వెంకటేశ్వరరావుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ లో వెంకటేశ్వరరావును కలిసి హామీ ఇచ్చిన విధంగా ట్రై స్కూటినీ స్వయంగా అందజేశారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు, నిమ్మల రామానాయుడు చేస్తున్న పనులను చూసి అభినందించేందుకు వెంకటేశ్వరరావు గత నెలలో పాలకొల్లులోని మంత్రి నిమ్మల కార్యాలయానికి ఆటోలో వచ్చారు. చంద్రబాబు గారితో ఫోటో దిగాలనే కోరికను వెలిబుచ్చారు. దీంతో అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా కోరిక నెరవేరుస్తానని, ట్రై సైకిల్ అందజేస్తామని మంత్రి నిమ్మల హామీ ఇచ్చారు. దివ్యాంగుడి స్పందన చూసి చలించిన మంత్రి నారా లోకేష్.. తన సొంత నిధులతో వెంకటేశ్వరరావుకు ట్రై స్కూటీ అందజేస్తానని హామీ ఇచ్చారు. నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. మంత్రి లోకేష్ ను స్వయంగా కలిసి ట్రై స్కూటీ అందుకోవడం పట్ల వెంకటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు.

# నగరంలో అనధికార నిర్మాణాలపై ఉక్కుపాదం

**.గుంటూరు నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)**



నగరంలో అనధికార నిర్మాణాలు, ప్లానును అతిక్రమించి అదనపు కట్టడాలు జరిపిన యజమానులపై నగరపాలక సంస్థ కొరడా జోలిపిస్తుంది. మంగళవారం బ్రాడీపేట ,పాత గుంటూరు, పెదపాలకలూరు, హేమనీ నగర్ ,గోరంట్ల తదితర ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ బృందం విస్తృతంగా దాడులు నిర్వహించింది ,అనధికార గృహాలను తొలగింపజేసింది, నగర కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఆక్రమణ తొలగింపు బృందం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది ..ఇప్పటికే సచివాలయాల ద్వా.రా గుర్తించిన అనధికార కట్టడాలను, అలాగే నిర్దేశిత ప్లాన్ లేకుండా కట్టిన అదనపు కట్టడాలను కూల్చివేసింది .ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుందని కమిషనర్ వెల్లడించారు. సచివాలయాల వారీగా ఇప్పటికే అనధికార ,ప్లాన్ లేని భవనాలను గుర్తించామని ,దశలవారీగా వాటిని తొలగిస్తామని చెప్పారు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీంఆగస్టు2025 అనంతరం కట్టిన కట్టడాలకు కూల్చివేత నిర్వహిస్తామని నగర కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు.

# విన్నకోట పదవికి వన్నె తేవాలి... పోతినేని





**మంగళగిరి నవంబర్ 11 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరిలో టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు కార్యాలయంలో నూతనంగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావు మంగళవారం టీడీపీలోని తమ సామాజిక వర్గం నాయకులతో కలసి పోతినేని ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విన్నకోట శాలువాతో పోతినేని ని ఘనంగా సత్కరించారు. అనంతరం పోతినేని మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు పదవులు పంపకంలో కూడా న్యాయం చేస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే కమ్యూనిజం భావాలతో ఉన్న విన్నకోట టీడీపీ అభివృద్ధికి, పార్టీ గెలుపుకు చేసిన కృషిని గుర్తించి, మంత్రి లోకేష్ కార్పొరేషన్ డైరెక్టర్ తో గౌరవించడం అభినందనీయమన్నారు. పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేసి భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను పొందాలని పోతినేని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోట సాంబశివరావు, రంగశెట్టి నరేంద్ర, ఆకుల ఉమామహేశ్వరరావు, అన్నెం కుసుమ, గాదె శ్రీనివాసరావు, మిరియాల సత్యనారాయణ, రాఘవరపు బాలకృష్ణ, మల్లాది శ్రీనివాసరావు, మోతుకూరి రవి, కాపు సంఘం నాయకులు కంకణాల శంకర్, చిట్టెం అవినాష్, తిరుమల శెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది.....!

**కొల్లిపర నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)**




మండలంలోని అన్నవరం, హనుమాన్ పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. దీనికి గాను రైతు సేవా కేంద్రానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఏ రైతు కూడా నాణ్యత ప్రమాణాల ప్రకారం ఉన్న తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతుసేవ కేంద్రము నందు %వాూూ% ద్వారా ధాన్యం సేకరించే తేదీ మరియు సమయంతో కూడిన కూపన్లు జారీచేయడం, ధాన్యం కొనుగోలు ఏ దశలోనైనా రైతు నష్టపోకుండా పూర్తి మద్దతు ధర వచ్చే విధంగా చేస్తున్న ప్రయత్నానికి రైతులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రేడ్ ఏ రకం మద్దతు ధర క్వింటాలు %–% 2389, 75 కేజీలకు %–% 1792 మరియు సాధారణ రకం మద్దతు ధర క్వింటాలు %–% 2369, 75 కేజీలకు %–% 1777 రూపాయలు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎన్ శ్రీనివాస్ రెడ్డి తోపాటు , అగ్రికల్చర్ ఆఫీసర్, అన్నవరం పంచాయతీ ప్రెసిడెంట్ శివయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# పోరాట ఫలితంగానే పేదలకు పట్టాలు




రొంపిచర్ల నవంబర్ 11( లక్ష్యం న్యూస్) గత రెండు దశాబ్దాలుగా భూస్వాముల ఆధీనంలో ఉన్న భూములను విడిపించి పేదలకు పట్టాలి ఇచ్చేందుకు తాము చేసిన పోరాటమే కారణమనిరాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ అన్నారు.కెసిఆర్ఐ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కూకట్పల్లి ప్రసాద్ మాట్లాడారు. నగరికల్ రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామంలో పేదలకు ఇచ్చిన పట్టా భూముల్లో డివాస స్థలం ఏర్పాటు చేసుకోకపోవట వలన భూస్వాములు దానిని ఆక్రమించుకొని సాగు చేసుకుంటూ గత 20 సంవత్సరాల నుండి అనుభవిస్తున్నారు లబ్ధిదారులు వద్ద ఎటువంటి పట్టా గాని ఏ ఎటువంటి ఆధారాలు గాని లేకపోవటం వల్ల ఆ యొక్క నక్కల కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ కలెక్టర్ గారికి ఆర్డిఓ గారికి కుల సంఘాలు దగ్గరకు రాజకీయ పార్టీలు ఆశ్రయించి 15 సంవత్సరాల నుంచి అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారు ఈ క్రమంలో ఏసిఆర్ఐ సమస్త మరియు ఆశ్రయించగా 17 రోజుల్లో పట్టాలను వాళ్లకి ఇప్పించడం జరిగింది. ఇటువంటి పోడాటాలు కానీ ఎటువంటి ఆందోళనలు గాని లేకుండా రాజ్యాంగ నిబంధనలను అధికారులకు అవగాహన కల్పించి ఆ పట్టాలు ఇప్పించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కుందా శ్యాంప్రసాద్ జిల్లా అధ్యక్షులు నిరీక్షణ రావు సత్తనపల్లి ఇంచార్జి చల్లా శ్రీనివాసరావు తదితరులు మరియు ఆ యొక్క లబ్ధిదారులు పాల్గొని ఈ సమావేశమైన ముందు మాట్లాడటం జరిగినది సమస్య యొక్క వెన్నపాన్ని మన్నించి లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన రొంపిచర్ల మండల తాసిల్దారు మరియు డిప్యూటీ తాసిల్దారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# డోన్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**– "ఏసీబీ వలలో డోన్ డిప్యూటీ తహసీల్దార్"**

**– 35 వేల లంచం తీసుకుంటు పట్టుబట్ట డిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజు**

డోన్(కర్నూలు జిల్లా) నవంబర్11(లక్ష్యం న్యూస్): డోన్ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి చేప ఏసీబీ అధికారుల వలకు చిక్కింది. 35వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలవేసి పట్టుకున్నారు డిప్యూటీ తహసీల్దార్, రైతు సునీల్ రాజు వద్ద నుంచి ?35,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. డోన్ మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన రైతు డి. వేణుగోపాల్ చౌదరి గత రెండు సంవత్సరాలుగా తన భూమిన జగదుర్తి గ్రామం లో ఉన్న తన పొలం ఆన్‌లైన్‌లో నమోదు చేయించేందుకు ప్రయత్నిస్తున్నాడు. అయితే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పని పూర్తి కాలేదని రైతు తెలిపాడు. ఈ నేపథ్యంలో, ఆ పనిని చేయాలంటే రూ. 35,000 ఇవ్వాలని డిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించగా, ఏసీబీ డీఎస్పీ సోమన్న నేతృత్వంలో బృందం ఉచ్చు వేసి, సునీల్ రాజును రైతు నుండి లంచం స్వీకరిస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.అటు తర్వాత ఏసీబీ అధికారులు సునీల్ రాజు కార్యాలయంలో శోధనలు నిర్వహించి పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# డీఎస్పీ హనుమంతరావుని కలిసిన ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు

**నరసరావుపేట నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట ఇంచార్జ్ డిఎస్పీ హనుమంతరావు నీ మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి (ఎమ్మార్పీఎస్ఎస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు, పల్నాడు జిల్లాల అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ మాట్లాడుతూ సత్తెనపల్లి డిఎస్పీగా ఉన్నంతకాలం ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు అండగా ఉన్నారని అట్రాసిటీ కేసుల్లో బాధితులకు అండగా నిలబడి వెంటనే న్యాయం చేసే వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే ఇప్పుడు ఇంచార్జ్ డిఎస్పి హనుమంతరావు అని కూడా గర్వంగా చెప్తున్నాను. నరసరావుపేట ఇన్చార్జిగా రావటం చాలా సంతోషంగా ఉందని డిఎస్పీ అణగారిన వర్గాలు అందరికీ ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో న్యాయం జరగాలంటే నర్సరావుపేట డిఎస్పి హనుమంతరావు బాధ్యతలు స్వీకరిస్తే అందరికీ న్యాయం చేకూరుస్తారు. బాధితులకు అండగా నిలబడి న్యాయం చేస్తారని ఆయన వలన న్యాయం జరుగుతుందని మేము భావిస్తున్నాము అలాంటి వ్యక్తిపై కొద్దిరోజుల క్రితము ఎవరో వడ్డీ వ్యాపారస్తులు సోషల్ మీడియాలో కొంతమంది ఆయన మీద



చేసిన ఆరోపణలను ఎమ్మార్పీఎస్ఎస్ ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున మేము ఖండిస్తున్నాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము ఎందుకంటే అలాంటి డిఎస్పి హనుమంతరావు నరసరావుపేట డివిజన్లో ఉంటే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ లేకుండా చేస్తారని, మనందరికీ న్యాయం చేస్తారని, సత్తనపల్లి డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఎస్సీలకు అండగా నిలబడిన వ్యక్తి, అలాంటి వ్యక్తిపై గిట్టని వాళ్లు వడ్డీ వ్యాపారస్తులు ప్రజలను పీల్చి పిప్పి



చేసేవారు ఆయన మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.వాటిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. అలాంటి మంచి మనిషి పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు అని తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి హనుమంతరావు నీ కలవటం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు కొండ మోడీ సురేష్ మాదిగ నాదెండ్ల మండలం ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఉచిత ఇంటిస్థలం : ప్రత్తిపాటి

–పట్టణంలో నివాసయోగ్యం లేని పేదల్లో 199 మందికి రేపు ఇళ్ల మంజూరు.

–టిడ్కో గృహాల్లో నివాసముండని వారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, త్వరలోనే అర్హులైన కొత్తవారికి కేటాయిస్తాం.

– స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట నవంబర్ 11లక్ష్యం న్యూస్**

పేద, మధ్యతరగతి వర్గాల ఛిరకాల వాంఛ అయిన సొంతింటి కలను నిజం చేయాలన్న ధృఢ సంకల్పంతో కూటమిప్రభుత్వం ఉందని, త్వరలోనే పట్టణాలు, గ్రామాల్లో ఇంటిస్థలం లేనివారిలో అర్హుల్ని గుర్తించి ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. తమ సమస్యలు, ఇబ్బందులు తెలియచేస్తూ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించిన ప్రత్తిపాటి. వాటి పరిష్కారంలో భాగంగా అధికారయంత్రాంగంతో మాట్లాడి, ప్రజలకు త్వరగా న్యాయం చేయాలని సూచించారు. పట్టణంలో నివాసముండే ఇళ్లులేని 199 పేద కుటుంబాలకు ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను బుధవారం మంజూరు చేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. తమకు ఇంటి స్థలాలు



కావాలని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తమ కుటుంబీకులకు వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ సాయం అందించాలని కోరుతూ పలువురు ప్రత్తిపాటికి అర్జీలు అందించారు. వారి విజ్ఞప్తులు పరిశీలించిన ఎమ్మెల్యే, తప్పక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ అర్జీలను వెంటనే ప్రభుత్వానికి పంపించాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అర్జీలు ఇచ్చినవారిని ఉద్దేశించి మాట్లాడిన ప్రత్తిపాటి.. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివాసముండే ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబానికి సొంతిల్లు అందించాలన్న ధృఢసంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వం ఉందని, ఇంటి నిర్మాణానికి జాగా లేని వారికి త్వరలోనే ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామాల్లోని వారికి 3 సెంట్లు, పట్టణాల్లోని వారికి 2 సెంట్ల స్థలం మంజూరు దిశగా ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించిందన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా అమలుచేసిన జగనన్న కాలనీలు, సెంటు పట్టాల పంపిణీలోని అవకతవకల్ని సరిచేసి, అర్హులకు న్యాయం చేస్తుందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసం ఉండకుండా నిరుపయోగంగా ఉంచడంపై స్పందించిన ప్రత్తిపాటి.. ఇళ్లు పొంది వాటిని సద్వినియోగం చేసుకోని వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు చెప్పారు. లబ్ధిదారులు తమకు అప్పగించిన ఇళ్లలో నివాసం లేకుంటే. వారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, వాటిని అర్హులైన ఇతరులకు కేటాయించనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి విజన్.. రాష్ట్ర ప్రగతికి, ఏపీ పారిశ్రామిక పురోగతికి ఆక్సిజన్.. : ప్రత్తిపాటి

**–విశాఖ సిఐఐ సమ్మిట్.. ఏపీలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలకనుంది: ప్రత్తిపాటి**

**–భాగస్వామ్య సదస్సు పెట్టుబడులు, ఒప్పందాలతో యువతకు 7.5 లక్షల ఉద్యోగాలు : ప్రత్తిపాటి**

**–పరకామణి సొమ్ము పప్పుబెల్లాల్లా పంచుకున్నందునే వైసీపీనేతలు విచారణకు అడ్డు తగులుతూ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు : ప్రత్తిపాటి.**



**చిలకలూరిపేట నవంబర్ 11 లక్ష్యం న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ రాష్ట్ర ప్రగతికి, జగన్ విధ్వంస, అవినీతి పాలనతో నిర్వీర్యమైన ఏపీ పారిశ్రామిక పురోగతికి ఆక్సిజన్ లా పనిచేస్తోంది. కూటమిప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న విశాఖ సిఐఐ సమ్మిట్.. ఏపీలో పారిశ్రామిక విప్లవానికి నూతన శకానికి నాంది పలకనుంది. సమ్మిట్ తో కలిగే లబ్ధితో రాష్ట్రం ఇన్ ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ సిటీల వృద్ధి, క్వాంటమ్, ఏఐ ఆవిష్కరణల్లో జెట్ స్పీడ్ తో ముందుకెళ్లడం ఖాయం.

9.8 లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం..9.8 లక్షల కోట్ల పెట్టుబడులు రాక.. 410 ఒప్పందాల కార్యరూపం రాష్ట్ర పారిశ్రామిక విప్లవంలో నూతన అధ్యాయమనే చెప్పాలి. మంత్రి లోకేశ్ సమర్థత.. పట్టుదల.. కృషితో పెట్టుబడుల ఆకర్షణలో నవ్యాంధ్రప్రదేశ్ స్వల్పకాలంలోనే అంతర్జాతీయస్థాయిలో అగ్రభాగాన నిలవడం ఖాయం. సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహణతో ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలైన ఇంటికో పారిశ్రామికవేత్త.. 20 లక్షల ఉద్యోగాల కల్పన అమలు దిశగా కీలక ముందడుగు పడనుంది. సదస్సు కేంద్రంగా జరిగే ఒప్పందాల ద్వారా ప్రభుత్వ కృషితో 7.5 లక్షల ఉద్యోగాలు లభించనుండటం రాష్ట్ర యువతకు గొప్ప వరమనే చెప్పాలి. జగన్ దుర్మార్గపాలన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి దూరంచేస్తే, చంద్రబాబు సుపరిపాలన ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలను ఏపీకి ఆకర్షిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలుగా అమలైన జే ట్యాక్స్, అవినీతి, బెదిరింపులతో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాకుండా పోయాయి. ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం కేవలం 5 లక్షల కోట్ల పెట్టుబడులు 5.13 లక్షల ఉద్యోగాల సాధనకే పరిమితమైంది. కల్తీ నెయ్యి ఘటనలో తమ పాత్ర లేనప్పుడు వైసీపీనేతలు ఎందుకు విచారణకు సహకరించరు? శ్రీవారి లడ్డూ నెయ్యి కల్తీలో తమపాత్ర.. ప్రమేయం లేనప్పుడు వైసీపీనేతలు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు. సిట్ దర్యాప్తును నీరుగార్చేలా నిందారోపణలతో ఎందుకు ప్రభుత్వ విచారణకు అడ్డుతగులుతున్నారు పరకామణి సొమ్ముసహా స్వామివారి ఆస్తుల్ని, ప్రజల కష్టార్జితాన్ని పప్పుబెల్లాల్లా పంచుకున్నారు గనుకే.. వైసీపీనేతలు పదేపదే తితిదేపై, ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఏడుకొండలవాడితో పెట్టుకున్నవారికి పుట్టగతులుండవనేది జగమెరిగిన సత్యం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# మున్సిపల్ కార్యాలయంలోతొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జయంతి వేడుకలు

## స్వాతంత్ర ఉద్యమంలో, ఈ దేశ నిర్మాణంలో మౌలానా అబ్దుల్ కలాం అజాద్ పాత్ర అజరామం చైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేట నవంబర్ 11 లక్ష్యం న్యూస్**



మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని అధికారులతో కలసి కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమ సమయంలో దేశానికి ఆయన చేసిన సేవలను , స్వాతంత్రం సాధించిన అనంతరం ఈ దేశ నిర్మాణం లో వారి ప్రతిభ పాటవాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ.షేక్ అబ్దుల్ రహీం.మేనేజర్ మొహిద్దిన్ , రాజేంద్ర.సానిటరీ ఇనస్పెక్టర్ సి హెచ్ రమణ రావు. మెప్మ సి వో లు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రాయితీపై శనగ విత్తనాలు

**యడ్లపాడు నవంబర్ 11 లక్ష్యం న్యూస్**



మండలంలోని పలు గ్రామాలలో 25% రాయితీపై శనగ విత్తనాల పంపిణీ చేయుచున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్ తెలిపారు. సెనగ జేజి 11 అను విత్తన రకం పూర్తి ఖరీదు కిలో 78 రూపాయలు కాగా 25% సబ్సిడీ అనగా 19.50 రూపాయలు సబ్సిడీ పోగా రైతు వాటా 58.50 రూపాయలుగా నిర్ణయించడం జరిగినది. ప్రస్తుతం 95 క్వింటాళ్ల సెనగ విత్తనాలు ఎడ్లపాడు, జాలాది, తుర్లపాడు, సొలస మరియు లింగారావుపాలెం గ్రామ రైతుసేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నవి. అవసరం మేరకు మరింత నిల్వలో కూడా సప్లై చేయడం జరుగుతుంది.

# పరిశ్రమలకు పెద్దపీట - కలెక్టర్

## - చీరాలపై సీఎం ప్రత్యేక దృష్టి

## - ఎమ్మెల్యే కొండయ్య

**చీరాల నవంబర్ 11 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం అనుకూల పరిస్థితులు ఉన్న ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తుందని ఎటువంటి కాలయాపన లేకుండా వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు నాయుడు పరిశ్రమల శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం నాయన పల్లి తో పాటు మరో రెండు ప్రాంతాలలో సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో పరిశ్రమలకు శంకుస్థాపన చేసారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

జిల్లాలో వ్యాపార రంగానికి అనుకూల మైన పరిస్థితులు ఉన్నాయని ప్రతి ఒక్కరూ వ్యాపార వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ పిలుపు నిచ్చారు. ఎం.ఎస్.ఎం.ఇ చేనేత టెక్స్ టైల్స్ పార్కుకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం.కొండయ్య శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున వ్యాపారవేత్తలను ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు26 జిల్లాల లో 80 ఏ.ఎస్.ఎం.ఇ పరిశ్రమలను స్థాపించ డానికి ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తున్నారని ఆయన చెప్పారు. జిల్లాలో నిజాంపట్నం, అమృతలూరుమండలం గోవాడ, వేటపాలెం మండలం నాయినిపల్లి మూడు ప్రాంతాలలో పరిశ్రమలనుకూడా స్థాపించడానికి ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో ఆక్వా రంగం, పర్యాటక రంగం ఎంతో వేగవంతంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. వేటపాలెం మండలం నాయిని పల్లి గ్రామంలో 23 ఎకరాల విస్తీర్ణంలో చేనేతటెక్స్ టైల్స్ శంకుస్థాపన చేయడం జరిగిందని టెండర్లు కూడా పిలవడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించ డానికి చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. సమాజం అభివృద్ధి చెందాలంటే పిల్లలను ఆడ మగ అనే తేడాలు లేకుండా అందరిని సమానంగా చదివించాలని ఆయన చెప్పారు. చదువుకంటే వినూత్నంగా



టెక్స్టైల్ పార్కు శంకుస్థాపనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్యలు

ఆలోచించగలిగితే అభివృద్ధి చెందుతారని ఆయన చెప్పారు. జిల్లాలో త్వరలో జాబ్ మేళా నిర్వహించి యువకుల కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో చేనేత కార్మికులను ఆదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు చేనేత టెక్స్ టైల్స్ పార్కును మంజూరు చేశారని ఆయన అన్నారు. చీరాలలో తయారైన కుప్పడం వస్త్రాలకు అంతర్జాతీ య స్థాయిలో గుర్తింపు వచ్చిందని ఆయన అన్నారు. వేటపాలెం మండలం నాయిని పల్లి గ్రామంలో 23 ఎకరాల విస్తీర్ణంలో 8.5 కోట్ల రూపాయల తో చేనేత టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంద న్నారు. చీరాల నియోజకవర్గంలో చేనేత టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేయడం వల్ల 3 వేల మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి ఆయన చెప్పారు. చీరాల నియోజకవర్గంలో టెక్స్ టైల్స్ పార్కును ఏర్పాటు వల్ల ఈ ప్రాంతంలో ప్రజలకు ఉద్యోగ అవకాశాలు ఇక్కడే లభిస్తాయని ఆయన చెప్పారు. చేనేత టెక్స్ టైల్స్ పార్కు నిర్మాణం వల్ల ఈ ప్రాంతం అంతా కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. చీరాలలో ఆటోనగర్ 400 మందికి ఏ.పి.ఐ.ఐ.సీ. ద్వారా ప్లాట్లు కేటాయించడానికి చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. నాయిని పల్లి రాజీవ్ నగర్ స్వగృహ కాలనీలో 530 మందికి గృహాలు మంజూరు చేశామని ఆయన చెప్పారు. చేనేతపురికాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరిస్తా మన్నారు.



స్మశాన భూమికి అవసరమైన స్థలాన్ని కేటాయించ డానికి త్వరలో చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. చీరాల ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి తక్షణమే వైద్య సహాయం అందించ డానికి చర్యలు తీసుకు న్నామని ఆయన చెప్పారు. చీరాలకు క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం 23.75 లక్షలరూపాయలు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కో చైర్మన్ సజ్జా హేమలత, జాయింట్ కలెక్టర్ భావన, ఏ.పీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ నరసింహా రావు, చేనేత జౌళి శాఖ ఏ.డి రఘు నందన్, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, వేటపాలెం ఎంపీడీఓ రాజేష్,తహసిల్దార్ గీతా, చీరాల మున్సిపల్ చైర్మన్ మి%శీ%చాల సాంబ శివరావు, చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కవర్తపు జనార్ధన్, నాసిక వీరభద్రరావు, బుచ్చేశ్వ రరావు,గుత్తి రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యత తోనే నాయీ బ్రాహ్మణ హక్కులు సాధ్యం

**ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు**



చిలకలూరిపేట నవంబర్ 11 లక్ష్యం న్యూస్

స్వాతంత్రం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ నాయీ బ్రాహ్మణులు అసెంబ్లీలో అడుగుపెట్టలేదని ప్రభుత్వాలు మారిన పాలకులు మారుతున్నా నాయీ బ్రాహ్మణులు మాత్రం రాజకీయ వివక్షత గురవుతూనే ఉన్నారని బార్బర్ వృత్తిదారులు వృత్తిని సంరక్షించుకోవడంలో వైద్య, వాయిద్య కళాకారులు వారి వారి వృత్తిని కాపాడుకోవడంలో వైఫల్యం చెందుతున్నారని సమైక్యతతోనే నాయీ బ్రాహ్మణ హక్కులు సాధ్యం కాగలవని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు పేర్కొన్నారు. పత్తిపాడు స్థానిక సంఘ కార్యాలయంలో పత్రిక ముఖంగా నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు జిల్లా అధ్యక్షులు కొండూరు అంకమ్మరావు మాట్లాడుతూ కార్పొరేటు శక్తులు సెలూన్ రంగంలోకి ప్రవేశించడం వలన బార్బర్ వృత్తి సంక్షోభంలో పడిందని ఫెడరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని సంఘ కార్యకలాపాలు నిర్వహించుకునే దానికి సంఘానికి స్థలం కేటాయించాలని ఈనామ్ భూములకు పట్టాదారు పుస్తకాలు అందించాలని పోలీస్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే బార్బర్లను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి చేబ్రోలు శ్రీనివాసరావు నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు జిల్లా గౌరవ సలహాదారులు ఎం రాజు సీనియర్ నాయకులు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

# ధూళిపాళ్ళ ఆరోపణలు అవాస్తవాలు

## :- ఎంపీపీ టి.శ్రీనివాసరావు





పెదకాకాని, నవంబర్ 11. లక్ష్యం న్యూస్: పెదకాకాని మండల వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నాపై చేసిన ఆరోపణలు అవాస్తమని అ న్నారు. మా పార్టీ ఎంపీటీసీలను ప్రలోభాల కు గురిచేసి ఎంపీపీగా నాపై అవిశ్వాస తీర్మానం పెట్టి నా మీద మా పార్టీ మీద బురదజల్లే మాటలు చెబుతున్నారని. నేను ఎలాంటి బహిరంగ చర్చకైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. నాపై తప్పుడు కేసులు పెట్టి నన్ను జైలు పాలు చేశారని తెలిపారు. నేను ఎలాంటి భూకబ్జాలకు అవినీతికి పాల్పడలేదని గతంలో నేను తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు మంచి వాడిని అని అన్నా ఎమ్మెల్యే నేడు చెడ్డవాడిగా ఎమ్మెల్యే కు కనబడుతున్నానని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షులు ఎం.మల్లికార్జున రెడ్డి, కృష్ణారెడ్డి , మురళి రెడ్డి, షేక్ నజీరు, బందెల ఉదయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దాసరికార్పొరేషన్ డైరెక్టర్ గానానియామకానికి సహకరించిన పుల్లారావుకు కృతజ్ఞతలు. బ్రహ్మయ్య






చిలకలూరిపేట నవంబర్ 11 లక్ష్యం న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన చెన్నూరి బ్రహ్మయ్య మంగళవారం మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ను పట్టణంలోని క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెన్నూరి బ్రహ్మయ్య ను శాలువాతో సత్కరించారు.అనంతరం బ్రహ్మయ్య మాట్లాడుతూ పార్టీలో నాకు ఈ పదవి ఇచ్చినందుకు, మా నాయకులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.

# వైద్య శిబిరం నిర్వహించిన సంఘం సభ్యులను అభినందించిన కార్పొరేటర్ మొల్లి హేమలత





**మధురవాడ లక్ష్యం న్యూస్ , నవంబర్ 11**

జీవీఎంసీ జోన్ 2 పరిధి 5వ వార్డు వైఎస్సార్ కాలనీ లో వైఎస్ఆర్ కాలని సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత పాల్గొన్నారు. అనంతరం మొల్లి హేమలత మాట్లాడుతూ కాలని సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. వైద్య శిబిరంకు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఉచిత వైద్యం చేసి, ఉచిత మందులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం తీసుకొని క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని హేమలత సూచించారు. కార్యక్రమంలో మొల్లి లక్ష్మణరావు, ఓలేటి శ్రవణ్, వాయిలాడ అప్పారావు, వంక నూకరాజు, మొకర రవి , ఇమంది రాజు, కోసూరు మాధవ ,మోహన్ రావు , ప్రమీల దేవి, వాసు గీత, విష్ణు, శివ, షేక్ మదీనా కాలనీవాసులు పాల్గొన్నారు.

# బీహార్ లో ఎన్డీఏ జయకేతనం-పీపుల్స్ పల్స్

| బిహార్- 243 (మెజారిటీ- 122) | | | | | |
|---|---|---|---|---|---|
| | సర్వే సంస్థ | ఎన్డీయే | ఎంజీబీ | జేఎస్పీ | ఇతరులు |
| 1 | పీపుల్స్ పల్స్ | 133-159 | 75-101 | 0-5 | 2-8 |
| 2 | మ్యాట్రిజ్ | 147-167 | 70-90 | 0-2 | 2-8 |
| 3 | పీపుల్స్ ఇన్సైట్ | 133-148 | 87-102 | 0-2 | 3-6 |
| 4 | దైనిక్ భాస్కర్ | 145- 160 | 73-91 | 0-3 | 5-7 |
| 5 | జేవీసీ పోల్స్ | 135-150 | 88-103 | 0-1 | 5-7 |
| 6 | పీ-మార్క్ | 142-162 | 80-98 | 1-4 | 0-3 |

**(మొదటిపేజీ తరువాయి )**

ఉంది- పీపుల్స్ పల్స్

- ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం 'ప్లస్ ఆర్ మైనస్' ఉండే అవకాశాలు ఉంటాయి- పీపుల్స్ పల్స్

- 243 స్థానాలు ఉన్న బీహార్ శాసనసభలో అధికారం చేపట్టడానికి మ్యాజిక్ ఫిగర్ 122 కాగా, ఎన్డీయే కూటమికి 133-159 స్థానాలు, మహాఘట్ బంధన్ కూటమికి 75-101 స్థానాలు, ఇతరులకు 2 నుంచి 8 స్థానాలు, నూతనంగా ప్రారంభించిన జన్ సురాజ్ పార్టీకి 0-5 స్థానాలు వచ్చే అవకాశం ఉంది- పీపుల్స్ పల్స్

- ఎన్డీయే కూటమిలోని బీజేపీ 63-70, జేడీయూ 55-62, ఎల్జేపీ (ఆర్వీ) 12-17, హామ్ 2-5, ఆర్ఎల్ఎం 1-4 స్థానాలు గెలిచే అవకాశాలు ఉన్నాయి.

- మహాగట్ బంధన్ లోని ఆర్జేడీ 62-69, కాంగ్రెస్ 9-18, సీపీఐ(ఎంఎల్) 4-9 గెలిచే అవకాశాలున్నాయి- పీపుల్స్ పల్స్

- నూతనంగా స్థాపించిన జన్ సురాజ్ పార్టీ 0-5 స్థానాలు, ఏఐఎంఐఎం పార్టీ 0-2, సీపీఐఎంకి 0-3, వీఐపీకి 0-5, సీపీఐ 0-2, ఇతరులు 2-8 స్థానాలు గెలిచే అవకాశం ఉన్నట్టు పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వేలో వెల్లడయింది.

- బీజేపీకి 21.4 శాతం, ఆర్జేడీకి 23.3 శాతం, జేడీయూకి 17.6 శాతం, జన్ సురాజ్ పార్టీకి 9.7 శాతం, కాంగ్రెస్ పార్టీకి 8.7 శాతం, ఎల్జేపీకి 5 శాతం, ఇతరులకు 7.2 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది- పీపుల్స్ పల్స్.

- ముఖ్యమంత్రి ఎవరైతే బాగుంటుందని ప్రశ్నించినప్పుడు... తేజశ్వీ యాదవ్ కి 32 శాతం మంది, నితీశ్ కుమార్ కి 30 శాతం, ప్రశాంత్ కిషోర్ కి 8 శాతం, చిరాగ్ పాశ్వాన్ కి 8 శాతం, సామ్రాట్ చౌదరికి 6 శాతం, రాజేశ్ కుమార్ కి 2 శాతం మద్దతిచ్చారు.

- అగ్రవర్ణాలు, ఎస్సీలు, ఎస్టీలు, ఈబీసీ వర్గాల మద్దతులో ఎన్డీయే ఆధిక్యంలో ఉండగా... ముస్లిం, బుద్ధిస్టులు, ఓబీసీ సామాజిక వర్గాల్లో అధికశాతం మంది మహాఘట్ బంధన్ వైపు ఉన్నారని పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది.

- 66.8 శాతం మహిళలు ఎన్డీయేకి మద్దతిస్తుండగా, మహాఘట్ బంధన్ కు కేవలం 24.8 శాతం ఓటర్లు మాత్రమే మద్దతిస్తున్నారు - పీపుల్స్ పల్స్

- బ్రాహ్మణ, కుశ్వ, పాశ్వాన్, రాజ్ పుత్, కుర్మి, చమార్, భూమియార్, మల్లా, తేలి, బనియా, కాను, నోనియా సామాజిక వర్గాల్లో ఎన్డీయేకు ఆధిక్యత లభిస్తుంది.

- మహాఘట్ బంధన్ కేవలం యాదవ్, ముస్లిం, ఓబీసీల్లోని కొన్ని వర్గాల్లో మాత్రమే కొంత ఆధిక్యత కనబరుస్తోంది.

- దేశ రాజకీయాలపై ప్రభావం చూపనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పట్టు నిలుపుకోవడంలో అధికార ఎన్డీఏ కూటమికి 'నిమో' (నితీష్ంమోదీ) ఫార్ములా దోహదపడింది.

- జాతీయ స్థాయిలో నరేంద్ర మోదీకి ఉన్న జనాకర్షణ, రాష్ట్రంలో నీతిష్ కుమార్ పై ఉన్న ప్రజాదరణ బీహార్ లో ఏన్డీఏ గెలుపుకు అనుకూలంగా మారాయి.

- కేంద్రంలో బీజేపీకి పూర్తి మెజార్టీ లేకపోవడంతో జేడీ (యూ), టీడీపీలపై ఆధారపడిన నేపథ్యంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీఏకి కీలకంగా మారాయి. జాతీయ రాజకీయాల నేపథ్యంలో బీహార్ లో నితీష్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయానికి నరేంద్ర మోదీ సహా బీజేపీ జాతీయ నాయకులు క్రియాశీలకంగా పనిచేశారు.

- బీహారీలను ఆకర్షించడంలో నితీష్ కుమార్ వంటి జనాకర్షణ కలిగిన పెద్ద నాయకుడు తమ పార్టీలో లేకపోవడంతో బీజేపీ ఆయనపైనే ఆధారపడాల్సి వచ్చింది.

- నితీష్ కుమార్ 75 ఏళ్ల వయసులోనూ బీహార్ లో ఎన్డీఏకు ట్రంప్ కార్డుగా ఉన్నారు. నితీష్ కుమార్ క్లీన్ చీట్ ఇమేజీ ఎన్డీఏకు బలంగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు అభివృద్ధిని పట్టించుకోలేదని, అవినీతికి పాల్పడ్డారనే వ్యతిరేకత ఉన్నా 'నిమో' ఫార్ములా ఎన్డీఏకు అనుకూలించింది.

- వరుసగా 20 సంవత్సరాలు అధికారంలో ఉన్నా.... నితీష్ కుమార్ ప్రభుత్వ వ్యతిరేకతను తట్టుకొని నిలబడడానికి ప్రధాన కారణం ఆయనకు మహిళల ఆశీర్వాదమే.

- మహిళా ఓటర్లను ఆకర్షించడం నితీష్ కు ఇది మొదటి సారి కాదు. 2007లో పాఠశాలలకు వెళ్లే బాలికలందరికీ ఉచితంగా సైకిళ్ల పంపిణీ, 2016లో మద్యపాన నిషేధం వంటి చర్యలతో మహిళా ఓటర్లను ఆకర్షించిన నితీష్ కుమార్ ఇప్పుడు ఆర్థిక భారమైనా రూ.10 వేల నగదు బదిలీ పథకంతో విజయవంతం అయ్యారు.

- మహాఘట్ బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ లో 2020 ఎన్నికల్లో ఉన్న ఉత్సాహం 2025 ఎన్నికల్లో కనిపించలేదు. ప్రస్తుత ఎన్నికల్లో తేజస్వీ యాదవ్ నిరుద్యోగం, వలసలు అంశాలను ప్రచార అస్త్రాలుగా చేసుకున్నా 2020లో ఆయనకు యువతలో ఉన్న క్రేజీ ఇప్పుడు తగ్గింది.

- నిరుద్యోగం, వలసలపై యువతలో అసంతృప్తి కనిపించినా అది పూర్తిగా తేజస్వీ యాదవ్ కు అనుకూలంగా మారలేదు. ప్రశాంత్ కుమార్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, బీజేపీ కూడా యువత ఓట్లను ఆకర్షించాయి.

- మహాఘట్ బంధన్ కూటమికి ముస్లిం, యాదవ్ సామాజికవర్గాల్లో ఉన్న మద్దతుతో ఇప్పటికే 33 శాతం బలం స్థిరంగా ఉన్నా, దాన్ని 40 శాతానికిపైగా దాటించడమే తేజస్వీ యాదవ్ కు ప్రధాన సమస్యగా మారింది.

- మరోవైపు తేజస్వీ యాదవ్ కు తన తండ్రి లాలు ప్రసాద్ యాదవ్ పై ఉన్న 'జంగల్ రాజ్' అభియోగం పెద్ద గుదిబండగా మారింది. లాలు ప్రసాద్ యాదవ్ పరిపాలనలో యాదవ్ సామాజిక వర్గాల ఆధిపత్యాన్ని ఇప్పటికీ దళితులు, అగ్రవర్ణాలు మరవకపోవడం తేజస్వీ యాదవ్ కు ప్రతికూలంగా మారుతోంది.

- - మహాఘట్ బంధన్ నిరుద్యోగం, వలసలను ప్రచార అస్త్రాలుగా చేసుకుంటే, ఎన్డీఏ 'జంగల్ రాజ్'తో పాటు అభివృద్ధిపై ప్రచారం చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తేజస్వీ యాదవ్ పై కంటే ఎక్కువగా లాలు ప్రసాద్ యాదవ్ ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తూ 'జంగల్ రాజ్' ను ప్రధాన ప్రచార అస్త్రంగా మార్చుకున్నారు.

- ఇతర పార్టీలతో పోలిస్తే బీజేపీకి వనరులు అధికంగా ఉండడం కూడా ఎన్డీఏకు అనుకూలంగా మారింది. డిజిట

- మహాఘట్ బంధన్ కూటమిలో ప్రధాన భూమిక పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వలే ప్రజలను ఆకర్షించడంలో విఫలమయ్యారు. ఆయన 'ఓట్ చోరీ' నినాదం బీహార్ లో ఓట్లను రాల్చలేకపోయింది.

- దళితుల్లో మహాఘట్ బంధన్ పై కొంత సానుభూతి కనిపించినా దాన్ని ఓట్లగా మల్చడంలో ఆ కూటమి విఫలమైంది. 2020 ఎన్నికల్లో 5 వేల కంటే తక్కువ మెజార్టీ వచ్చిన స్థానాలు 50కి పైగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎన్నికల్లో తక్కువ మెజార్టీ స్థానాల్లో దళితులు కీలకంగా మారుతున్నారు.

- కొత్త పార్టీ జన్ సురాజ్ నేత ప్రశాంత్ కిషోర్ యువతను ఆకర్షించడంలో విజయవంతం అయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయనకు చెప్పుకోదగ్గ సీట్లు రాకపోయినా భవిష్యత్ లో బీహార్ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే పార్టీగా జన్ సురాజ్ ఎదగడం ఖాయం. - పోటాపోటీగా సాగిన 2020 అసెంబ్లీ ఎన్నికలకు ప్రస్తుతం జరుగుతున్న 2025 ఎన్నికలకు మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. దళితులలో ఆదరణ ఉన్న ఎల్జీపీ 2020లో విడిగా పోటీ చేయగా ఆ పార్టీ ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యంగా ఉంది. ఈ రెండు కూటముల్లోని పార్టీలను పోలిస్తే మహాఘట్ బంధన్ కంటే ఎన్డీఏ బలంగా కనిపిస్తోంది.

# ఏసీబీ దాడుల్లో పట్టుపడ్డ వీఆర్ఓ

**దేవరాపల్లి తహాశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు - లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వీఆర్వో**



**అనకాపల్లి లక్ష్యం న్యూస్ నవంబర్ 11**

రైతు నుంచి పట్టాదారు పాస్ పుస్తకం కోసం లంచం తీసుకుంటుండగా దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం పరిధిలో ఏసీబీ అధికారులు ఓ వీఆర్వోను రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు.పెదనందిపల్లి గ్రామానికి చెందిన వేచలపు సూర్యనారాయణ (రవి) తన తండ్రి పేరునున్న భూమిని తన పేరుకి మార్చించుకునేందుకు ఎం.అలమండ రెవెన్యూ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న వీఆర్వో చుక్క సూర్యనారాయణను సంప్రదించాడు. ఈ ప్రక్రియ కోసం వీఆర్వో రూ.25 వేల లంచం డిమాండ్ చేయగా, చివరికి రూ.20 వేలకే ఒప్పందం కుదిరింది.మంగళవారం సాయంత్రం దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో రైతు నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు చుక్క సూర్యనారాయణను రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు.అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, వీఆర్వో లంచం తీసుకున్న డబ్బును సాక్ష్యాలతో సహా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO